వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 31, ఆగష్టు 2024 16 పేజీలు

## జిల్లా కలెక్టరేట్ ఆఫీస్‌లో రెసిడెన్షియల్ హాస్టళ్ల పై సమీక్షా సమావేశం



2లో..

# మార్చి 2026 నాటికి దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తాం



రాష్ట్ర ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత క్రమంలో దేవాదుల ప్రాజెక్ట్

అదనంగా సేద్యంలోకి రానున్న 89 వేల 312 ఎకరాల కొత్త ఆయకట్టు

సస్యశ్యామలం కానున్న 7 జిల్లాలు

తుది దశకు చేరుకున్న ఫేస్ 3 పనులు

1100 కోట్లతో కాలువలలో పూడిక తీత, జంగల్ క్లియరెన్స్

ముంగింపు దశకు చేరుకున్న మరో 3 కొత్త చెరువుల నిర్మాణాలు...

దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్ద ప్రాజెక్టు పై జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి సమీక్షించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...

త్వరితంగా భూసేకరణకు ప్రత్యేక ఐఏఎస్ అధికారి...

పాల్గొన్న శాసన మడలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతలో దేవాదుల ప్రాజెక్టు మార్చి 2026 నాటికి పూర్తి చేసి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం బేగంపేట విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ములుగు జిల్లా జె.చొక్కారపు దేవాదుల ప్రాజెక్టుకు చేరుగా రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరీష్, శాసనసభ్యులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.



# చస్తే చావండి



ప్రజల ప్రాణాలు పట్టని మైనింగ్ శాఖ

కలెక్టర్ జోక్యం చేసుకున్నా కదలని అధికారులు

రెడ్లవాడ అక్రమ క్వారీకి అండదండలు

రాళ్ళ క్రింద సమాధి అవుతున్న శ్రీరాముని ఆనవాళ్లు

కన్నెత్తి చూడని పురావస్తు శాఖ అధికారులు

క్వారీ అనుమతుల రద్దు కోరుతున్న గ్రామస్తులు

**ప్రభాతవార్త, నెక్కొండ:** ఆనాటి బీఆర్ఎస్ పెద్దల అండదండలతో ఆరంభమైన రెడ్లవాడ మైనింగ్ అక్రమాలు నేటికీ యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. బాంబు బ్లాస్టింగులతో సమీప గ్రామాల ప్రజలు హడలిపోతున్నా మైనింగ్ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. చస్తే చావండి అన్న రీతిలో సమీప గ్రామాల ప్రజల ఫిర్యాదులను బుట్టదాఖలు చేస్తున్నారు. క్వారీ నుండి లేచిపడే రాళ్లు.. దుమ్మూదూళితో తమ పంటచేలు దెబ్బతినడంతో పాటు తమ ప్రాణాలకు ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు కలెక్టరుకు ఫిర్యాదు చేయగా మైనింగ్ శాఖలో కదలిక రావడం లేదు.



# జిల్లా కలెక్టరేట్ ఆఫీస్‌లో రెసిడెన్షియల్ హాస్టళ్ల పై సమీక్షా సమావేశం

## బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలపై ఎక్కువ శ్రద్ధ

## పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం

**వరంగల్ బ్యూరో,ఆగష్టు 30, ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం బిసి, ఎస్సీ, వెల్ఫేర్ హాస్టల్స్ మరియు కేజీబీవి, ట్రైబల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టళ్ల ప్రిన్సిపల్స్ రిజనల్ కోఆర్డినేటర్స్‌తో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణిగార్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలకు ధీటుగా కార్పొరేట్ పాఠశాల వాతావరణాన్ని కలిగి ఉండేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలపై ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలిని ఆర్సివో, ప్రిన్సిపల్స్‌లను ఆదేశించారు. పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. హాస్టల్స్‌లో కంప్లయింట్ బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలకి ఎలాంటి అసౌకర్యాలు, ఆహారం అందించుటలో లోపాలు ఉన్నట్లు అయితే కంప్లయింట్ బాక్స్‌లో వివరాలు రాసి విద్యార్థులకు అందుబాటులో ఉండేలా కంప్లయింట్ బాక్స్‌లు ఉండేలా చూడాలని అన్నారు. ఈ కంప్లయింట్ బాక్స్ తాళం చెవులు నావద్దనే ఉంటాయి అని వాటిని నేనే తెరిచే అవకాశం ఉందని పిల్లల పేర్లు, వారు రాసిన స్లిప్స్ గోప్యంగా ఉంచుతానని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచేలా చూడాలని, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య మరింత పెరగాలి అంటే ఇప్పటి నుండే తదనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బాలురు మరియు బాలికలు ఆశ్రమ పాఠశాలలో చదువుతో పాటు సమాజంలోని స్థితిగతులను పరిగణలోకి తీసుకొని విద్యార్థులు, టీచర్లు స్నేహభావంతో మెలిగే వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఉందని, జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్‌ను ఏ సమయంలోనైనా, రాత్రి వేళల్లో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, అధికారుల్లో అలసత్వాన్ని సహించేది లేదని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆర్సివో సన్వరూప రాణి, ట్రైబల్ వెల్ఫేర్ (డిసివో) పర్వతగిరి అపర్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిబీసిడిఓ పుష్పాలత, డిఎస్సిడిఓ భాగ్యలక్ష్మి, వర్ధన్నపేట సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చస్తే చావండి

మొదటి పేజీ తరువాయి

క్వారీ యాజమానితో కూర్చొని మాట్లాడుకుందామని మైనింగ్ శాఖలో ఓ అధికారి గ్రామ పెద్దలను బుజ్జగిస్తున్న తీరు వారి నడుమ ఉన్న చీకటి స్నేహానికి అద్దం పడుతోంది. మరోవైపు క్వారీ సమీపంలో ఉన్న రాముని ఆలయ ఆనవాళు క్వారీ బ్లాస్టింగుల ధాటికి కనుమరుగవుతున్నా అధికారులు చేష్టలుడిగి చూస్తుండటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ శివారులో ఏర్పాటు చేసిన అక్రమ క్వారీ మైనింగ్ కు అధికారులు అడ్డుకట్ట వేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. మైనింగ్ ప్రభావంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ మైనింగ్ పనులు మాత్రం ఆగడం లేదు. విచారణకు ఆదేశించినా అధికారులను క్వారీలోకి అనుమతించక పోవడం పలు విమర్శలకు దారితీస్తోంది.

**ఎన్వోసీని రద్దు చేసి క్వారీ ని సీజ్ చెయ్యాలని డిమాండ్..**

మండలంలోని రెడ్లవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన సీతారామ గ్రానైట్స్ కు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులను సైతం అడ్డుకుంటున్న మైనింగ్ నిర్వాహకుల వెనుక ఉన్న బడా నేతలు ఎవరని ప్రజలు ఆలోచిస్తున్నారు. గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేయాల్సిన క్వారీని గ్రామాల మధ్య ఏర్పాటుకు అనుమతులు ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వంలోని ఓ మంత్రి అండదండలతో అక్రమాలకు పాల్పడుతున్నారని గ్రామస్థులు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి అనుమతులపై కఠిన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

**అక్రమాలపై ఉక్కుపాదం మోపుతారా..**

కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన హైడ్రా వంటి కమిటీలను గ్రామ స్థాయిలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. మారుమూల గ్రామాల్లో కూడా అవినీతి పేరుకుపోవడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో సహజ సంపద దోపిడికి గురైంది. సహజ సంపదను కాపాడాల్సిన ప్రభుత్వాలు తన అనుచరగనంతో ఇష్టారీతిన అక్రమాలకు పాల్పడ్డారు. అక్రమాలకు అడ్డుకట్ట వేసే చట్టాలను ఏర్పాటు చేసి అక్రమంగా ఏర్పాటు చేసిన మైనింగ్కు చరమగీతం పాడాలని తండా వాసులు కోరుతున్నారు.

**ప్రభుత్వ భూమిని ప్రవేటు భూమిగా చూపి..**

క్వారీ ఏర్పాటులో చూపిన ప్రవేటు పట్టా భూమికి తక్కువ ట్యాక్స్ లు చెల్లించే వెసులుబాటు ఉండటంతో క్వారీకి దరిదాపుల్లో లేని భూమిని పట్టా భూమిని చూపిస్తూ అనుమతులు పొందిన భూమిపై రెవెన్యూ అధికారులు కూడా విచారణ చేపట్టాల్సి ఉంది. అక్రమంగా చూపిన భూమిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**మైనింగ్ శాఖ అధికారి రాయభేరాలు**

రెడ్లవాడ క్వారీ అనుమతులపై ఆది నుండీ ఎన్నో ఆరోపణలున్నా నాటి నుండి నేటి వరకూ సంబందిత అధికారులు ఏనాడూ స్పందించిన పాపానపోలేదు. తాజాగా క్వారీ అనుమతుల రద్దు కోరుతూ సమీప గ్రామాల ప్రజలు కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా మైనింగ్ శాఖలో ఓ అధికారి క్వారీ యజమాని తరపున వారితో రాయభేరాలు నడుపుతుండటం ఈ అక్రమంలో సదరు అధికారుల పాత్రను బట్టబయలు చేస్తోంది. ప్రజల ప్రాణాలకు గండంగా మారడంతో పాటు క్వారీ సమీపంలో ఉన్న శ్రీరామునికి సంబంధించిన ఆనవాళ్లు కూడా లేకుండా పోతున్నా అధికారులకు పట్టకపోవడం గమనార్హం.



# మార్చి 2026 నాటికి దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తాం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా దేవాదుల ఇంటెక్ పంప్ హౌస్‌ను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్ద దేవాదుల ప్రాజెక్టు, సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి రాష్ట్ర నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీలతో శుక్రవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం జై చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు వద్ద సమాచార పౌర సంబంధాల శాఖ, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క), శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, నీటి పారుదల శాఖ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి ప్రాజెక్ట్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులను పవర్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకోవడమే కాకుండా గోదావరి జలాల తరలింపు వారి నియోజకవర్గాల్లో నీటిపారుదలకు సంబంధించిన ప్రాజెక్టుల, కాలువల పెండింగ్ పరిస్థితులపై ఆయా శాసన సభ్యుల అభిప్రాయాన్ని తెలుసుకొని, ఆయా ప్రాజెక్టులపై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. సమీక్ష సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ దట్టమైన అటవీ ప్రాంతంలో సమీక్ష సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. 2008 సంవత్సరం శిలాఫలకం వేయబడ్డ దేవాదుల ప్రాజెక్టును 2026 సంవత్సరం మార్చిలోపు పూర్తిచేసి ప్రాజెక్టును ప్రారంభించి గోదావరి జలాలలతో ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతలో పెట్టింది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు నీటి పారుదల శాఖ పనులను నాణ్యతతో యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. నిర్దేశిత గడువులోగా దేవాదుల పూర్తి చేసి 5 లక్షల 57 వేల ఎకరాలకు నిరందిస్తామని అన్నారు. సమ్మక్క సాగర్ బ్యారేజీ కట్టడం వల్ల 300 రోజుల పాటు 60 టిఎంసీల సాగునీరు ఎత్తిపోతల ద్వారా అందిస్తామని అన్నారు. దీని ద్వారా (వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలు సస్యశామలం అవుతాయన్నారు. ఛత్తీస్‌గడ్ ప్రభుత్వాన్ని ఒప్పించి ఎన్‌ఓసి సేకరించి సమ్మక్కసాగర్ బ్యారేజ్‌లో నీరు నిల్వ చేస్తామన్నారు. దేవాదుల ప్రాజెక్టునకు సంబంధించిన పెండింగ్ బిల్లులు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టు పెండింగులో ఉన్న భూసేకరణకోసం ఇరిగేషన్ శాఖ బతోపేతంకోసం 700 మంది సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను 18 వేల లక్షర్‌లను ఔట్ సోర్సింగ్‌పై నియమించాలని తెలిపారు. మొత్తం మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేయాలన్న ప్రణాళికతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు ఇప్పటికే భూ సేకరణతో సహా 91% పనులు పూర్తి అయినాయి. మిగిలిన పనులు పూర్తి చేసి 2025 మార్చి నాటికి 89 వేల 312 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2004-2005లో అప్పటి ప్రభుత్వం 6016 కోట్ల అంచనా వ్యయంతో మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టును కాలక్రమంలో పేజ్ -2, ఫేజ్ -3లుగా విస్తరించడంతో 17 వేల కోట్లకు పెరిగింది. ఇప్పటి వరకు 14 వేల 188 కోట్ల ఖర్చుతో ప్రాజెక్టు నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయని అన్నారు. మొత్తం భూసేకరణ 33 వేల 224 ఎకరాలుగా నిర్ణయించగా ఇప్పటివరకు 30 వేల 268 ఎకరాలను సేకరించినారు. మరో 2వేల 957 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొదటి దశలో 3 రిజర్వాయర్‌లు, 4 పంప్ హౌజ్‌ల ద్వారా 1 లక్షా 24 వేల ఎకరాల ఆయకట్టుకు 350 క్యూసెక్కుల నీరు అందించినారు. అదేవిధంగా రెండో దశలో 9 రిజర్వాయర్లు 7 పంపు హౌజ్‌ల ద్వారా 1 లక్షా 93 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించినామన్నారు. తుది దశకు చేరుకున్న మూడో దశ పూర్తి అయిన పక్షంలో 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టుకు 10 పంప్ హౌజ్‌ల ద్వారా 1750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మల్టీ స్టోరేజి ఎత్తిపోతల పథకంగా పేరొందిన ఈ ప్రాజెక్టులో గోదావరి నీటిమట్టం నుండి 469 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తి పోయనున్నారు. మొత్తం 39.16 టీఎంసీల నీటిని ప్రతి సంవత్సరం 170 రోజులు నీటిని ఎత్తిపోయడం జరుగుతుందన్నారు. సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ ద్వారా 300 రోజులు 60 టియంసిల గోదావరి జలాలను ఉపయోగంలోకి తీసుకొస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతి ఎకరానికి నీరు అందెల చూస్తామని అన్నారు. 1100 కోట్ల రూపాయలతో కాలువలలో పూడిక తీయుటకు జంగల్ క్లియరెన్స్‌కు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కొరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమీక్షా సమావేశంలో చర్చించిన అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చిత్త శుద్దితో, నిజాయితీతో పూర్తి సమర్ధతతో పనిచేయాలని నిరంతరం అందుబాటులో ఉండాలని తెలిపారు.

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ 2008 సంవత్సరంలో దేవాదుల ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేయడం జరిగిందని, సుమారు 15 సంవత్సరాలు ఈ ప్రాజెక్టు పనులు నత్త నడకగా ఉన్నాయని 2026 మార్చ్ నాటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రాజెక్టును పూర్తి చేస్తామని పేర్కొన్నారు. సుమారు ఇంకా 3 వేల ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందని, రైతులను రాజును చేయడమే ఉద్దేశ్యంతో ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని తెలిపారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంతో ఉన్న సమస్యను పరిష్కరించడం కోసం అధికారులను ఆ రాష్ట్రానికి పంపించడం జరిగిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ స్టోరేజ్ చేసిన నీటిని లిఫ్ట్ చేయటం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి దరసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ద్వారా ములుగు నియోజకవర్గానికి సాగునీరు రావడం లేదని, కన్నాయిగూడెం ప్రాంతంలో తుపాకుల గూడెం బబ్యారేజ్ దేవాదుల బ్యారుజ్ నిర్మాణం కొరకు భూమి కోల్పోయిన రైతులకు మానవీయ కోణంలో ఆలోచించి తగినంత నష్టపరిహారం అందించాలన్నారు. మంగపేట, కన్నాయిగూడెం, ఏటూనాగారంలో కెనాల్స్‌పై ఏర్పాటు చేసిన లిస్టులో సరిగా పనిచేయక తాగునీరు అందడం లేదన్నారు. ఆకల ద్వారా నర్సంపేటకు నీరందిస్తూ కొత్తగూడెం కూడా సాగునీరు అందించేలా ప్రణాళిక చేయాలని కోరారు. పేదరికాన్ని తగ్గించడానికి సాగునీరు పెంచడమే పెద్దమ్మ కర్తవ్యమని అన్నారు. రామప్ప నుండి పాకాల పోయే ప్రాంతంలో 6 వేల ఎకరాలకు సాగునీరు అందించుటకు కాలువలు నిర్మించాలని కోరారు. రామప్ప నుండి లక్నవరానికి కెనాల్ మంజూరు చేశారని, కానీ ఇపనపటి వరకు భూసేకరణ జరగలేదన్నారు. రామప్ప లక్నవరం లింక్ను త్వరగా పూర్తిచేయాలని మంత్రి సీతక్క కోరారు.

శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకం 15 సంవత్సరాల నుంచి పూర్తి కాకుండా పనులు నత్తనడక కొనసాగాయి కాని నూతన ప్రభుత్వం ఏర్పాటు జరిగిన అనంతరం సాధ్యమైనంత తొందర్లోనే ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పూర్తి చేయడం జరిగింది తెలిపారు. సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ ద్వారా ఎగువ నుంచి వస్తున్న నీటిని నిల్వ చేస్తూ దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ ప్రాంతాలకు మళ్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్టు నుంచి నీటి మళ్లింపు విషయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళిక ద్వారా నీటిని అందించాలని అన్నారు.

ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ నిర్మాణం జరిగిన అనంతరం దేవాదుల ఎత్తిపోతుల పథకం ద్వారా నీటిని నిరంతరం లిఫ్ట్ చేసే అవకాశం వచ్చిందని అన్నారు. 300 రోజులు నీటిని లిఫ్ట్ చేయడం ద్వారా 60 టియంసిల గోదావరి జలాలను ఉపయోగించుకోవచ్చు. దీని ద్వారా అనేక ప్రాంతాలకు సాగు నీటిని అందుతుందని అన్నారు. 3 వేల ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందని ఫేజ్ 3లో రామప్ప వరకు గోదావరి నది జలాలలను మళ్లించడం జరిగిందని రామప్ప నుంచి ధర్మసాగర్ వరకు ధర్మసాగర్ నుంచి ఇతర ప్రాంతాలకు నీటిని మళ్లించాల్సి ఉంటుందని దానికోసం టెన్నెల్‌ను పూర్తిగా వినియోగించుకోవాలని అన్నారు.

శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, కె.ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ, యశస్విని రెడ్డి, డాక్టర్ మురళి నాయక్ తమ తమ నియోజకవర్గాల్లో ప్రాజెక్టుల నిర్మాణం, పెండింగ్ కాలువల పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ తదితర సాగునీటి సమస్యలు గురించి మంత్రులకు వివరించారు.

ఈ సమావేశంలో కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరీష్, ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, నీతి పారుదల శాఖ ఈఎన్‌సి, ఎస్సీ, ఈఈలు, డిఇలు, సంబంధిత శాఖల అధికారులు ఏజెన్సీలు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

**-మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపల్‌రెడ్డి**



*పరకాల, ఆగష్టు 30, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రబుత్వం ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రుణమాఫీ కొదరి రైతులకు మాత్రమే అవుతుందన్నారు. డిసెంబర్ 9 కట్ అప్ డేట్‌తో మోసాలు చేయవద్దని ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకురైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. రుణమాఫీ అమలులో అనేక నిబంధనలు విధించి రైతుల సంఖ్య కుదింపు వేయడం సరికాదని షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రోజుకో ప్రకటన చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొందని అన్నారు. ఇప్పటివరకు 22 లక్షల రైతు ఖాతాల్లో 17వేల 933 కోట్లు జమ చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించిందని ఎన్నికల నాడు ఏకకాలంలో 2లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో అనేక కొర్రీలు పెట్టి రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదన్నారు. రాష్ట్రంలో 42లక్షలు రైతులు అర్హులుగా ఉంటే కేవలం 22లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని తెలిపారు. బ్యాంకులు, సొసైటీ వారిగా పరిశీలిస్తే కొన్ని చోట్ల పది పదిహేను శాతం కూడా రుణమాఫీ కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాస్‌పుస్తకాలు ఉండి రుణం తీసుకొని ప్రస్తుతం పాసుపుస్తకాలు లేని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. రైతుబంధు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ జరిగినప్పుడు రుణమాఫీలో సాంకేతిక సమస్యలు ఉంటూ కాలయాపన చేయడం సరికాదని అన్నారు. రుణమాఫీ కాక కొందరు రైతులు, రుణమాఫీ వచ్చి తిరిగి రుణాలు మంజూరు కాక మిగతా రైతుల పొలాలు వదిలి బ్యాంకులు చుట్టూ వ్యవసాయ శాఖ కార్యాలయాలు చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారని అన్నారు. తుది విడత గడువు ప్రకటించి ఆలోపు బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

# నిషేదం నీడలో గుట్కా, పాన్‌మసాలాల విక్రయాలు

**భారీగా నిల్వ చేసిన హోల్‌సెల్ వ్యాపారులు**

**ధరలు రెట్టింపు చేసి అమ్మకాలు**

**పట్టించుకోని సంబందిత శాఖల అధికారులు**

*భూపాలపల్లి, ఆగస్టు30, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోగాకు, నికోటిన్ కలిగిన ఉత్పత్తులను నిషేదించింది. వాటితో తయారై విక్రయాలు జరిగేవి ప్రధానంగా అంబర్, ఆర్ఆర్, అనార్, పాన్‌బహార్, విమల్, బాహుబలి ఉండగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జోరుగా విక్రయాలు చేస్తూ అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. నిషేదంకు ముందు అందర్, ఆర్ఆర్, అనార్ లాంటి పోగాకు సంబందించిన పొట్లాలు రూ. 15కు లభించగా వాటి ధర రెట్టింపు చేశారు. పాన్‌బహార్, విమల్, బాహుబలి లాంటి పౌచ్‌లు రూ. 10 లభించగా ఇప్పుడు రూ. 20కి విక్రయాలు చేస్తున్నారు. భూపాలపల్లి పట్టణంతో పాటు మండల కేంద్రాలలో హోల్‌సేల్ వ్యాపారులు ఒక్కో బస్తా ధర డబుల్ చేయటం మూలంగానే తాము అధిక ధరలకు అమ్మకం చేస్తున్నామని పాన్‌షాపు, కిరాణషాపు యజమానులు తెలుపుతున్నారు. నిషేదిత గుట్కా, పాన్ మసాలాల విక్రయాలు జిల్లాలో విచ్చలవిడిగా జరుగుతున్నా సంబందిత శాఖ అధికారులు ఎటువంటి నిఘా కాని కనీస తనిఖీలు చేపట్టకపోవటం పట్ల తీవ్రంగా ఆరోపణలు వస్తున్నాయి.

**ఏడాది పాటు నిషేదం......**

పొగాకు, నికోటిన్ కలిగి ఉన్న గుట్కా, పాన్ మసాలాలను రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాటు బ్యాన్ చేసింది. ఈ నిషేదం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలువురు హోల్‌సెల్ వ్యాపారులకు కలిసివచ్చింది. సర్కార్ నుంచి ప్రకటన వెలువడగానే భారీ ఎత్తున స్టాక్ తెప్పించుకొని రహస్య ప్రదేశాల్లో నిల్వ చేసినట్లు సమాచారం. గుట్టు చప్పుడు కాకుండా కిరాణ, పాన్‌షాపు యజమానులకు అధిక ధరలతో విక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా గుట్కా, పాన్ మసాలాల తయారీ, నిల్వ, సరఫరా, విక్రయాలను నిలిపివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఈ ఏడాది మే 24 నుండి వచ్చే ఏడాది మే 24 వరకు నిషేదం విధిస్తూ ఫుడ్ సేఫ్టీ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

**నిషేదం నీడలో యధేచ్ఛగా అమ్మకాలు..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విక్రయాలను నిలిపివస్తూ ఉత్తర్వులు అమలు చేస్తున్నప్పటికి నిషేదం నీడలో ఈ దందా చేసే బడా వ్యాపారులు రహస్యంగా అమ్మకాలు చేస్తున్నారు. గతంలో ఈ వ్యాపారం చేసి సొమ్ము చేసుకున్న వారే ఈ వ్యాపారంను కొనసాగిస్తున్నట్లు సమాచారం. కిరాణం



షాపు నీడలో గుట్కా, పాన్‌మసాలలు, అంబర్ తదితర పోగాకు సంబందించిన బస్తాలను పెద్ద ఎత్తున డంప్ చేసుకొని పాన్‌షాపులకు, ఇతర విక్రయాలు చేసే వారికి రోజు వారిగా రహస్యంగా అందజేస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరికి అనుమానం రాకుండా ఈ వ్యాపారం చేసే పలువురు వారు ఎంచుకున్న ప్రాంతాలలో రహస్యంగా నిల్వ చేసినట్లు తెలుస్తోంది. నిషేదం కలిసి వస్తున్నందున ఈ వ్యాపారంను మూడు పూవులు ఆరు కాయలుగా పెంచి విక్రయాలు చేసుకుంటున్నారు. ఈ దందా విషయంలో సంబందిత శాఖ అధికారులకు సమాచారం ఉన్నప్పటికి ప్రేక్షక పాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. బ్లాక్ దందాకు అండగా నిలుస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. నిషేదం నీడలో ఈ అక్రమ దందాను కొంత మంది వ్యాపారులు యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆశయంకు తూట్లు పోడుస్తున్నారు. ఈ అక్రమ దందాను అరికట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు

*వలిగొండ ప్రభాతవార్త:*

వాహన చోదకులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠీన చర్యలు తప్పవని చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ యదయ్య అన్నారు. శుక్రవారం వాహన తనిఖీలో భాగంగా వలిగొండ పట్టణ అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెంబర్ ప్లేట్లు లేకుండా, లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపవద్దని, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే నేరగ్రస్తులవుతారని అన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులే శిక్షార్హులవుతారని, తమ పిల్లలకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలతో చెలగాటం ఆడద్దని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఏఎస్ఐలు సత్యనారాయణ, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# పత్నీతండాలో ఛోరీ

**రూ.2లక్షల 69వేలు అపహారణ**

*నర్సింహులపేట,ఆగష్టు 30,ప్రభాతవార్త*

మండలంలోని నర్సింహపురం బంజర గ్రామపంచాయతీ పత్ని తండాలో శుక్రవారం చోరీ జరిగింది. స్థానిక ఎస్సై మాలోతు సురేష్ తెలిపిన వివరాల ప్రకారం ..తండాకు చెందిన గుగు లోతు రాందాస్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు డబ్బాలు పగులగొట్టి రూ. 2లక్షల 69వేలను ఎత్తుకెళ్ళారు. దీనితో ఇంట్లో దొంగతనం జరిగినట్టు గుర్తించి యజమాని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యా దు చేయగా తండాకు చెందిన భూక్య లచ్చు,సుమన్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# ఘనంగా పోచమ్మ బోనాలు

*పరకాల, ఆగష్టు 30, ప్రభాతవార్త*

పరకాల పట్టణంలో శ్రావణ మాసంలో నిర్వహించుకునే పండుగలలో భాగంగా శుక్రవారం పోచమ్మ భోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతలకు పూజలు నిర్వహించి బొడ్రాయి వద్ద ఘనంగా బోనాలతో మహిళలు భక్తిశ్రద్దలతో బొడ్రాయి వద్ద తమ మొక్కులు చెల్లించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా బోనాలతో బయలుదేరి స్థానిక పోచమ్మ గుడి వద్ద బోనాలు ఊరేగింపుగా వెళ్లి బోనం సందర్శించారు. ప్రజలందరు ఆయురారోగ్యాలతో జీవనం సాగిస్తూ, రైతులు, సాగుచేసిన పంటతో ఆశించిన దిగుబడులను సాధించి ఆర్థిక పురోగతి సాధించాలని బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

# పందులతో పరేషాన్

**-పట్టించుకోని అధికారులు**

*ఎల్కతుర్తి ప్రభాతవార్త:*



మండలంలోని దామెర గ్రామంలో పందుల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వాటి పెంపకం దారులు విచ్చలవిడిగా గ్రామాలలో విడిచి పెట్టడం వల్ల వాటితో వ్రున దోమలు కుట్టి చిన్న పిల్లలకు, పెద్దలకు జ్వరాలతో పాటు మెదడూపు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లు ప్రజలు తెలియజేస్తున్నారు. పందుల వలన ఇబ్బందితో పాటు ఇండ్లకు చొరబడి సామాగ్రిని కొరికేస్తున్నాయని వాటితోపాటు కోతులు, ఊర కుక్కలు, పందుల బెడద వల్ల గ్రామములో కంటికి కునుకు లేకుండా పోతుందని, వాటితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రజలు మీడియా ద్వారా అధికారులకు వివరించారు. సంబంధిత అధికారులు తక్షణమే పందుల పెంపకం దారులను పిలిపిం న్యాయం చెయాలని ప్రజలు వేడుకొని తెలియజేస్తున్నారు

# రైతు రుణమాఫీ కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు మండల కేంద్రం శారాజీపేట గ్రామంఉల రైతు రుణమాఫీ కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి బి.గోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ 2024లో భాగంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ జరగకపోవడం వల్ల రుణమాఫీ జరగని రైతుల కుటుంబ సర్వేను వ్యవసాయ శాఖ చేపట్టిందని, కుటుంబ సభ్యుల నిర్ధారణ జరగకపోవడం వలన రుణమాఫీ కానీ ప్రతి ఒక్క రైతు తమ యొక్క కుటుంబ సభ్యుల నిర్ధారణ వ్యవసాయ శాఖ అధికారుల వద్ద చేపించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాస్ గౌడ్, ఏఈఓలు నాగార్జున, శివకుమార్, గ్రామపంచాయగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక**

**-గ్రామాల్లో జ్వర సర్వేలు, ఆరోగ్య వైద్య శిభిరాలు**

*కాటారం, ఆగష్టు 30, ప్రభాతవార్త*

కాటారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఫ్రైడే డ్రైడే సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో స్థానిక వైద్యాధజకారిణీ డాక్టర్ మంతెన మౌనిక ఆదేశాల మేరకు డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. కాటారం, గోపాలపూర్ రెండు గ్రామాల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసి జ్వర సర్వేలు నిర్వహించారు. గ్రామాలలో డ్రైడే నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల



అవగాహన కల్పించారు. దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలని, ఇండ్లలో కొబ్బరిబొండాలు, పాత టైర్లు, ప్లాస్టిక్ కవర్లు ఉండకుండా చూసుకోవాలని, దోమ తెరలు వాడాలని, ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్, కలరా వ్యాప్తి చెందుతాయని అన్నారు. కావున పరిసరాలను, ఇంటిని పరిశుభ్రంగా ఉంచు కోవాలని తెలియజేశారు. డ్రైడేలో భాగంగా గారెపల్లి, ఎర్రగుంటపల్లిలో జిల్లా ఎపెడమిక్ టీం పైరా త్రేయిన్ స్ప్రే చేశారు. ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాలలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, సూపర్‌వైజర్ సరళ, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సుమన్, డాక్టర్ వందన, జిల్లా ఎపెడమిక్ టీం సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్, హెల్త్‌అసిస్టెంట్స్ కాపర్తి రాజు, టి.సమ్మయ్య, ఏఎన్‌ఎంలు శ్యామల, రజిత, ఆశాలు లత, రమ, స్వరూప రాణి, సరిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారుల ఇంటి వద్దకే సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు

**-కాటారం మండలంలో44, మల్హర్‌రావు మండలంలో 56చెక్కుల అందజేత**

**-మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు**

*కాటారం, ఆగష్టు 30, ప్రభాతవార్త*



సిఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారుల ఇండ్ల వద్దకే నేరుగా వెళ్లి చెక్కులను శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రభుత్వ వ్యక్తిగత(పిఏ) సహాయకులు ఆకుల చంద్రశేఖర్ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు అందజేశారు. కాటారం మండలంలోని బస్వాపూర్, కొత్తపల్లి, బయ్యారం, కాటారం, ఇబ్రహీంపల్లి, చిదినపల్లి, గొల్లపల్లి, దంతాలపల్లి, చింతకాని, కిష్టరావుపేట, ఆదివారంపేట, ధన్వాడ, శంకరాంపల్లి, జాదరావుపేట, లక్ష్మీపూర్, సుందరాజుపేట, దేవరాంపల్లి, గంటగూడెం, గంగారం గ్రామాలకు చెందిన 44చెక్కులు, మల్హర్‌రావు మండలంలోని మల్లారం, తాడిచర్ల, ఇప్పలపల్లి, కుంభంపల్లి, చిన్నతూండ్ల, పెద్దతూండ్ల, కొండంపేట, వల్లెంకుంట, ఎడ్లపల్లి, రుద్రారం గ్రామాలకు చెందిన 56చెక్కులను మంత్రి శ్రీధర్‌బాబు మంజూరు ఇప్పించగా లబ్దిదారుల వద్దకే నేరుగా వెళ్లి చెక్కులను అందజేయడంతో మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంథని నియోజకవర్గంలోని పలు ఆసుపత్రులలో అనారోగ్యంతో చికిత్స పొంది సహయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి మంత్రి శ్రీధర్‌బాబు ప్రభుత్వం నుండి సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంజూరు చేపించినట్లు తెలిపారు.

## ఇసుక తరలిస్తున్న లారీ, ట్రాక్టర్ పట్టివేత

*రేగొండ, ఆగష్టు 30, ప్రభాతవార్త*

అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ, ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు రేగొండ ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. శుక్రవారం లింగాల క్రాస్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న లారీ, ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. లారీ ఓనర్ శ్రీనివాస్ రావు, ట్రాక్టర్ ఓనర్ హరీష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో కొన్ని చోట్ల ఇసుక డంపును గుర్తించి సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఏరియాలో ప్రమోషన్‌లకు లైన్ క్లియర్

**ఏఐటియుసి బ్రాంచీ కార్యదర్శి రమేష్**

*భూపాలపల్లి, ఆగష్టు30, ప్రభాతవార్త*




భూపాల పల్లి ఏరియాలో వివిధ ప్రమోషన్‌లను రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఇచ్చేందుకు సింగ రేణి యాజమాన్యం సిద్దంగా ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. పట్టణంలోని కామ్రెడ్ కోమురయ్య భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2003 జీవో నెంబర్ 5 ప్రకారం 2005 నుండి రూల్ ఆఫ్ రిజర్వేషన్‌లను అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగా సింగరేణిలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జనాబా నిష్పత్తి ప్రకారం ప్రమోషన్‌లు రావటం లేదని భావించిన సింగరేణి యాజమాన్యం రూల్ ఆఫ్ రిజర్వేషన్ 100 పాయింట్ల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ అమలుచేస్తుందన్నారు. ఈ విధానం వలన సంస్థలో పనిచేస్తున్న ఇతర బీసీ, ఎఫ్‌సి కులాలకు వర్తించదని గుర్తించిన ఏఐటియుసి సంస్థలో ఉన్న అన్ని కులాల కార్మికులకు వారి నిష్పత్తిలో ప్రభుత్వ నిభంధనల మేరకు సర్క్యులర్ అమలు చేయాలని కోరామన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం అన్ని కులాల వారిగా న్యాయం జరిగేలా రూల్స్ పాటిస్తూ ప్రమోషన్‌లు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. వివిధ డిపార్ట్‌మెంట్‌లలో పనిచేస్తున్న వారందరికి రిజర్వేషన్ ప్రకారం త్వరలో ప్రమోషన్‌లు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు మాతంగి రాంచందర్, గురిజేపల్లి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీని సన్మానించిన జర్నలిస్టులు

*భూపాలపల్లి, ఆగష్టు30, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన బోనాల కిషన్‌ను శుక్రవారం కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ఆయన చాంబర్‌లో కలసి సన్మానించారు. అదనపు ఎస్పీ బోనాల కిషన్‌ను మర్యాద పూర్వకంగా కలసిన జర్నలిస్టులు పూల బోకే అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ బోనాల కిషన్ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు జర్నలిస్టులు సహకరించాలని, పోలీసులు, జర్నలిస్టులు ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎడ్ల సంతోష్, సామంతుల శ్యాం, జల్ది రమేష్, సామల శ్రీనివాస్, గుమ్మడి రవీందర్, బండ మోహన్, కడపాక రవి, బొగ్గ వివేకానంద, సృజన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.






**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## రంగయ్యపల్లిలో బతుకమ్మ విగ్రహం ఆవిష్కరణ

*రేగొండ, ఆగష్టు 30, ప్రభాతవార్త*



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహన్ని వాసవి క్లబ్ సంఘం నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ దగ్గు సంధ్యారాణి-వెంకటేశ్వర్లు బతుకమ్మ విగ్రహనికి భూదానంగా చేయగా, గార్లపాటి శ్రీనివాసులు శ్రీలతలు విగ్రహన్ని ఏర్పాటు చేశారు. వాసవి క్లబ్ వాయిస్ గవర్నర్ గుమ్మడవెల్లి సత్యనారాయణ విగ్రహన్ని ఆవిష్కరించారు. విగ్రహవిష్కరణ అనంతరం వాసవి క్లబ్ ప్రతినిధులకు శాలువా కప్పి సన్మానం చేశారు. స్వీట్లు, పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ గౌరవ అధ్యక్షులు కటకం రాజు, మాజీ ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి, మాజీ సర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి జీవిత, యిరుకుల అమర్నాథ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక నిల్వలు పట్టివేత

*మొగుళ్లపల్లి, ఆగష్టు 30, ప్రభాతవార్త*



మండలంలోని కొరికిశాల గ్రామ పంచాయతీ పరిధిలోని బద్దంపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన ఇసుక నిల్వలను పోలీసు, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా దాడి చేసి శుక్రవారం పట్టుకున్నారు. బద్దంపల్లి శివారు పెద్దవాగు నుండి అక్రమంగా ఇసుకను తరలించడానికి రహస్య ప్రాంతంలో అక్రమార్కులు ఇసుకను నిల్వ చేశారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఇరు శాఖల అధికారులు దాడిచేసి పట్టుకున్నారు. ఈదాడుల్లో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సురేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయం..!

**-శరవేగంగా కొనసాగుతున్న శానిటేషన్ పనులు**

**-ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు**

*కాటారం, ఆగష్టు 30, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో వైటీసీ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయం కోసం కేటాయించగా అట్టి భవనంలోని గదులను, పరిసరాలను గ్రామ పంచాయతీ సిబ్బంది శుభ్రపరుస్తున్నారు. శరవేగంగా సబ్ కలెక్టర్ కార్యాలయం కోసం కేటియించిన గదులల్లో శానిటేషన్ పనులను జీపి సిబ్బంది, అదనపు కూలీలతో ముమ్మరంగా పనులు చేపిస్తున్నారు. కార్యాలయం ఆవరణలో పిచ్చి మొక్కలు, గడ్డి లేకుండా పరిసరాలను పరిశుభ్రం చేపిస్తున్నారు. కాగా శుక్రవారం కాటారం మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి శానిటేషన్ పనులను పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వారితో పాటు కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# బదలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ : సీఎండీ బలరామ్

**- 2364మంది బదలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ**

**- సెప్టెంబర్1 నుంచి అమలు**

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు30 - ప్రభాతవార్త:

సింగరేణిలో బదలీ వర్కర్లుగా పనిచేస్తున్న వారిని జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తు శాశ్వత ఉద్యోగులుగా గుర్తించనున్నట్లు సంస్థ సీఎండీ బలరామ్ తెలిపారు. ఈ క్రమబద్ధీకరణ నిర్ణయం వచ్చే సెప్టెంబర్1 నుంచి అమల్లోకి వస్తుందని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయంతో సంస్థలో బదలీ వర్కర్లుగా పనిచేస్తున్న 2364మంది జనరల్ మజ్దూర్లుగా రెగ్యులర్ అవుతున్నారు. వీరిలో 243మంది మహిళలు కూడా ఉన్నారు. ఏడాదికాలంలో భూగర్భ గనుల్లో 190రోజులు, ఉపరితల గనుల్లో 240రోజుల విధులను నిర్వహించిన వారికి ఈ క్రమబద్ధీకరణకు



అర్హులుగా గుర్తిస్తున్నారు. ఈ మేరకు ఉత్తర్వులను జారీ చేయాల్సిందింగా డైరెక్టర్ (పర్సనల్)కు సీఎండీ ఆదేశాలను జారీ చేశారు. జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తున్న క్రమంలో అవకాశాన్ని పొందిన ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి అంకితభావం, క్రమశిక్షణతో కృషి చేయాలని సీఎండీ సూచించారు. విధులకు గైర్హాజరు కాకుండా, సమయపాలన పాటించాలన్నారు. ఈయేడాది వెయ్యికిపైగా ఇంటర్నల్ ఉద్యోగాలను భర్తీ చేయనున్నామని అర్హులైన వారికి ఉన్నత స్థాయికి చేరుకోడానికి అవకాశాలను కల్పిస్తామన్నారు.

సింగరేణిలో కారుణ్య నియామకాల్లో భాగంగా ఉద్యోగుల వారసులకు ఇస్తున్న ఉద్యోగాల్లో తొలుత వారిని బదలీ వర్కర్లుగా నియమిస్తుంది. ఏడాదికాలం పనిచేసిన తరువాత కనీస మస్టర్ల ఆధారంగా జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగోన్నతిని కల్పించి శాశ్వత ఉద్యోగులుగా సంస్థ గుర్తిస్తుంది. అటుపై వీరు సంస్థ ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులను పొందడానికి, వసతిగృహాల కేటాయింపుల్లోనూ ప్రాధాన్యత లభిస్తుంది.

**- ఏరియాల వారిగా క్రమబద్ధీకరణ అర్హుల సంఖ్య ఇలా :**

కార్పొరేట్ ఏరియా - 25, కొత్తగూడెం - 17, ఇల్లెందు - 9, మణుగూరు - 21, భూపాలపల్లి - 476, రామగుండం1 - 563, రామగుండం 2- 50, ఆడ్రియాల ప్రాజెక్టు -240, శ్రీరాంపూర్ - 655, మందమర్రి 299, బెల్లంపల్లి - 9మందిని క్రమబద్ధీకరించనున్నారు.

# పోలియో తరహాలో తలసేమియాపై అవగాహన అవసరం

**చిన్నారులకు పోలీస్, వైద్యులు అండగా ఉంటారు**

**సంకల్ప స్వచ్ఛంద సంస్థ సేవలు వెలకట్టలేనివి**

**ఘనంగా సంకల్ప స్వచ్ఛంద సంస్థ 14వ వార్షికోత్సవ వేడుకలు**

**పాల్గొన్న అడిషనల్ డిసిపి సిటిసి ఖమ్మం ఇ.విజయబాబు, డిసిహెచ్ రాజశేఖర్‌గౌడ్**

కార్పొరేషన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

దేశంలో పోలియో నిర్మూలన కోసం అవగాహన కల్పించిన విధంగా తలసేమియా వ్యాదిపై అవగాహన అవసరమని, దీని కోసం సమాజమంతా ఏకమవ్వాలని, అడిషనల్ డిసిపి సిటిసి ఇ.విజయబాబు, డిసిహెచ్ రాజశేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవ వేడుకలను ఖమ్మంలోని ఓ హోటల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు పి.అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన అడిషనల్ డిసిపి విజయబాబు మాట్లాడుతూ



ఒకప్పుడు పోలియో వ్యాది ఉధృతంగా ఉండేదని, ఇప్పుడు ఒక్క కేసు వచ్చినా తెలిసిపోతుందన్నారు. పోలియో వ్యాది ఎలా నిర్మూలమైందో అందరూ చేయి చేయి కలిపి పోరాడితే తలసేమియా వ్యాదిని కూడా అరికట్టవచ్చునన్నారు. తన వద్దకు ఎవరైనా పెళ్లికార్డు తీసుకొస్తే ముందు తలసేమియాకు సంబంధించిన టెస్టులు చేయించుకోమని సలహా ఇస్తానని తెలిపారు. తలసేమియా చిన్నారులకు సంకల్ప సంస్థ అందిస్తున్న సేవలను గత కొన్నేళ్లుగా దగ్గరగా చూస్తున్నానన్నారు. వ్యాది నిర్మూలనకు చిన్నారులను రక్షించుకునేందుకు సంస్థ సభ్యులు పడుతున్న కష్టం ఎనలేనిదని కొనియాడారు. ఈ సంస్థ నిర్వహణకు వైద్యుల సహకారం ఎంతో అవసరమని వైద్యులు అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని దిగ్విజయంగా 14 ఏళ్లు స్వచ్ఛంద సంస్థను నిర్వహించారని కొనియాడారు. చిన్నారులకు అవసరమైన రక్తదాన శిభిరాలను పోలీస్‌శాఖ ద్వారా ఏర్పాటు చేస్తామని తెలిపారు. చిన్నారులకు రక్తదానం చేసేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాను ఒక పోలీస్ అధికారిగా కంటే తాను ఒక సంకల్ప స్వచ్ఛంద సంస్థ సేవకుడిగా పాల్గొనేందుకు వచ్చానని పేర్కొన్నారు. డిసిహెచ్ రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ పోలీసులతో పాటు వైద్యులు కూడా తలసేమియా చిన్నారులకు అండగా ఉంటామన్నారు. రక్త కొరత ఏర్పడినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కూడా చిన్నారులకు రక్తం ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. తీరికలేని సమాజంలో తలసేమియా చిన్నారులకోసం సంకల్ప చేస్తున్న సేవలు అద్భుతమైనవన్నారు. తలసేమియా చిన్నారులకు సేవలు అందించేందుకు తాము భాగస్వాములం అవుతామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేయించారు. అనంతరం తలసేమియా చిన్నారులను తమ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి ఎన్.నర్సయ్య, వైద్యులు డాక్టర్ నారాయణమూర్తి, రాంప్రసాద్, గణేష్, అనురాధ, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచందర్, ఉదయ్‌భాస్కర్, వంశీ, కిరిటి, ఎన్.ఉపేందర్, నాగేశ్వరరావు, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**- కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క**

*పినపాక, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని జానంపేట గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.. జానంపేట గ్రామానికి చెందిన కట్టం సాయి (22) యువకుడు ద్విచక్రవాహనంపై ఇటికి వెళ్లే క్రమంలో ప్రధాన రహదారిపై గేదె అడ్డుగా రావడంతో అదుపుతప్పి ద్విచక్రవాహనం రోడ్డుపై పడగా యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు యువకుడిని మణుగూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. మృతుడు సాయి మంత్రి సీతక్క కుమారుడు దనసరి సూర్య అభిమాని. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క హుటాహుటిన మణుగూరుకు చేరుకున్నారు. ఆస్పత్రి మార్చురీలో ఉన్న సాయి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.




# రాజ్యాధికారం వస్తేనే రిజర్వేషన్ అమలు చేస్తారా?

**-మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ప్రభుత్వాని సూటి ప్రశ్న?**

*పర్వతగిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త*



ముదిరాజులకు రాజ్యాధికారాలు వస్తేనే రిజర్వేషన్ ఫలాలు అందుతాయా?అని వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మెపా టిజీ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం తమ మెనిఫెస్టోలో చేర్చిన రిజర్వేషన్ అంశంను ఈ స్థానిక ఎన్నికలలోపే పరిష్కరించాలని,బిసి జనగణన చేపడితే ముదిరాజ్‌లకే మేలు జరుగుతుందని,ముదిరాజులు ప్రభుత్వం పక్షపాతిగా ఉన్నారని అలాంటి వారికి ప్రభుత్వం నాయ్యం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ ముదిరాజ్, నీరటి రాజు ముదిరాజ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్టా ముదిరాజ్, మహబూబా జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్ ముదిరాజ్, మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి సింగని మహేష్, మహేందర్, రమేష్, సురేష్, మహేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను గుర్తించుటకు కమిటీని ఏర్పాటు చేయాలి

**-తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ గోధుమల కుమారస్వామి**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఉత్యమకారుల సమావేశం శుక్రవారం ఏకశీల పార్క్‌లో జరిగింది.ఈ సమావేశానికి దుర్గాదాస్ అధ్యక్షత వహించగా రాష్ట్ర కోఆర్డినేటర్ కన్వీనర్ గోధుమల కుమారస్వామి హాజరై కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉద్యమకారుల గుర్తింపుకై వెంటనే పార్టీలకు అతీతంగా తెలంగాణ నుండి ఉద్యమానికి కార్యాచరణ చేసిన తెలంగాణ ఉద్యమకారులతో కమిటీ వేస్తేనే నిజమైన ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వైపున నిర్ణయం తీసుకుని కమిటీని ప్రకటించి నిజాయితీని నిరూపించుకోవాలని ఈ సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అనంతరం కాజీపేట పట్టణ ఉద్యమకారుల కమిటీని నియమించడం జరిగింది.ముఖ్య సలహాదారులు ఎన్సీ ఈ.రాజు, అధ్యక్షుడిగా గోపనబోయిన రాజు, ఉపాధ్యక్షులు బరిగేల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి దార సూరి, కోశాధికారిగా బండారి శ్రీకాంత్, సహాయ కోశాధికారిగా గాదెపాక కిరణ్, ప్రచార కార్యదర్శిగా గడ్డం కిరణ్,కార్యదర్శి పసుల యాదగిరి, సహాయ కార్యదర్శి హబీబ్, దర్గా కార్యవర్గ సభ్యులుగా ఎమ్‌డి సలీం, తుల్ల అంజి, తాళ్ల రమేష్ ఎన్నుకోబడ్డారు.ఈ సమావేశానికి ఉద్యమ నాయకులు అంజాద్ బేగ్, దేవేందర్ రెడ్డి, అంకుశవాలి, నవరత్న ఆనంద్,నవీన్, గౌస్, ప్రకాష్ మొదలగు వారు హాజరైయ్యారు.



# గంజాయి ముఠా గుట్టు రట్టు

– యువత చెడు వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దు

శివం ఉపాధ్యాయ ఐపిఎస్, ఎస్పీ ఏటూరునాగారం



**ములుగు క్రైమ్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** పోలీస్ యంత్రాంగం గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపుతూనే ఉన్న అధికారుల కళ్ళు కప్పి గంజాయి విక్రయ ముఠాలు అక్రమ మార్గాల ద్వారా ఏజెన్సీ ప్రాంతాలలో చొరబడుతున్నారు. అనునిత్యం అధికారుల తనిఖీలకు బెంబేలెత్తిన గంజాయి విక్రయాల ముఠా రహదారి మార్గం గుండా కాకుండా గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న పడవల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా గంజాయి రవాణా చేస్తున్నారనే అరోపణలు ప్రజల నుండి వినబడుతున్నాయి. ఈ క్రమంలోని అక్రమంగా గంజాయి విక్రయించడానికి ప్రయత్నిస్తున్న ముఠా గుట్టును పోలీసులు చాకచక్యంగా చేదించారు. బుధవారం (28.08.2024) రాత్రి 2.00 గం॥ల సమయంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వాజేడు మండలంలోని వాజేడు గ్రామ శివారులోని వాజేడు ప్రభుత్వ జూనియర్ కాలేజీ రోడ్ జంక్షన్ మార్గంలో ఇద్దరు వ్యక్తులు ప్రభుత్వ నిషేదిత గంజయిని దారిన వెళ్ళే వారికి విక్రయించటానికి ప్రయత్నిస్తున్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అక్కడ ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో ఉండి పోలీసులును చూసి పారిపోవు ప్రయత్నం చేయగా, ఆ వ్యక్తులని అదుపులోకి తీసుకొని వారి వివరాలు అడగగా పొన్నాడ దుర్గ శివ (31) తండ్రి రాంబాబు, కుంజ నగేష్ (38) తండ్రి ముత్తయ్య అని నిందితులిద్దరిది వి.ఆర్.పురం మండలం, అల్లూరి సీతారామారాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని తెలిపారు. వారిని తనిఖీ చేయగా సుమారు 15,670 కేజీల గంజాయి దొరికింది వారు వ్యసనాలకు బానిసై ఆర్థిక అవసరాల నిమిత్తం అమాయక యువతను టార్గెట్ చేసి గంజాయి వ్యాపారం చేస్తున్నారన్నారు. ఈ వ్యక్తులపై కేసు నమోదు చేసి వెంకటాపురం సిఐ బండారు కుమార్ విచారణ చేపట్టారు. వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న 15,670 కేజీల గంజాయి విలువ సుమారు 3,91,750/- రూపాయలు ఉంటుందని అంచనా. చెడు వ్యసనాలకు బానిసలై యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దు శివ ఉపాధ్యాయ ఐపిఎస్, ఎస్పీ ఏటూరునాగారం. సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా గంజాయి తరలిస్తూ తెలంగాణ యువతను గంజాయికు బానిస చేసి చెడగొట్టె ప్రయత్నం చేస్తున్నారు. కావున యువత చెడు వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దు గంజాయి వంటి మత్తు పదార్థాలు సరఫరా చేసిన సేవించినా, ఎటువంటి సమాచారానైనా పోలీస్ వారికి తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

# పనిభారంతో సతమతమవుతున్న విద్యుత్ సిబ్బంది

ఆర్టిజెన్స్ కొరత 124 మందికి 71 మంది మాత్రమే

31 మంది సబ్‌స్టేషన్ వాచ్‌మెన్‌లకు గాను ముగ్గురే

ములుగు జిల్లాలో ఒక సెక్షన్‌కు 10 మంది చొప్పున

100 మంది జూనియర్ లైన్‌మెన్‌లను నియమించాలి

**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త :** ములుగు జిల్లా విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత కారణంగా ఉన్న సిబ్బంది పనిభారంతో సతమత మవుతున్నారు. ప్రత్యేక జిల్లా ఏర్పడి ఐదేళ్లు కాగా అన్ని శాఖల జిల్లా కార్యాలయాలు, సిబ్బంది నియామకం జరిగింది. ఎంతో కీలకమైన విద్యుత్ శాఖకు సంబంధించిన జిల్లా విద్యుత్ కార్యాలయం (ఎస్ఈ) ఏర్పడకపోవడంతో వినియోగదారులు, విద్యుత్‌శాఖ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ములుగు జిల్లాలో మొత్తం 10 సెక్షన్ ఉన్నాయి. ఒక్కొక్క సెక్షన్‌లో 10 మంది చొప్పున 100 మంది జెఎల్‌ఎంలు ఉండాలి. జిల్లాలో మొత్తం 31 సబ్ స్టేషన్‌లు ఉండగా ఒక్కో సబ్‌స్టేషన్‌కు 4 గురు ఆపరేటర్ల చొప్పున మొత్తం 124 మంది ఉండాల్సి ఉండగా ఉండగా కేవలం 71 మంది ఆర్టిజెన్స్ మాత్రమే ఉండగా 53 మంది ఆపరేటర్ల లోటు ఉంది. ఒక్కో సబ్ స్టేషన్‌కు 1 వాచ్‌మెన్ ఉండాలి, 31 సబ్ స్టేషన్‌లకు కేవలం (3) ముగ్గురే ఉండగా, 28 మంది వాచ్‌మెన్‌ల లోటు ఉంది. ఇంత మంది సిబ్బంది లోటు ఉండగా ఉన్న సిబ్బందిపై నిత్యం పనిఒత్తిడికి గురవుతున్నారు. ఇటీవల జరిగిన ప్రమోషన్స్‌లో జెఎల్‌ఎంలు పదోన్నతి పొందగా జిల్లాలో జూనియర్ లైన్‌మెన్‌లు ఏ ఒక్కరూ లేకుండా పోయారు. ములుగు జిల్లా భూపాలపల్లి జిల్లా నుండి బైఫర్‌కేషన్ జరిగి ఐదేళ్లు కావస్తుంది. అప్పుడు ప్రతి సెక్షన్‌కు ఒక ఫోర్‌మెన్ / సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ ఉండే విధంగా నిర్ణయించారు. దుర దృష్టవశాత్తు పస్రా, వాజేడు, వెంకటాపురం, మూడు సెక్షన్‌లకు ఎఫ్‌ఎం, ఎస్‌ఎల్‌ఐ లను నియమించకపోవడంతో ఈ మూడు సెక్షన్‌లలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ములుగు జిల్లా కేంద్రంలో ఎస్ఈ కార్యాలయ ఏర్పాటు చేసి, సిబ్బంది కొరతను తీర్చాలని ములుగు జిల్లా ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## బాధితులకు అండగా కాఫెడ్ సంస్థ

*ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ఆగస్టు 30, ప్రభాతవార్త:*



మన్యం వాసులకు ఆపత్కాల సమయంలో గత కొన్నేళ్లుగా అండగా కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ నిలబడుతోంది అని ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో చిరుతపల్లి గ్రామానికి చెందిన అట్టం కృష్ణమూర్తి ఇల్లు గురువారం ఉదయం ఐదు గంటల సమయంలో గాలి వానకు కుప్పకూలింది. పాఠకులకు విధితమే ఇల్లు కూలి వృద్ధ దంపతులు ఇద్దరు సర్వం కోల్పోయి వీధిన పడ్డారు. ఉన్న ఇల్లు కూలిపోవడంతో గూడు లేని పక్షుల్లా ఉన్నారని శుక్రవారం వార్త పేపర్‌లో వచ్చిన కథనాన్ని చూసి మేము సైతం సహాయం చేస్తామని కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చింది. కాఫెడ్ సంస్థ నిర్వాహకులు డైరెక్టర్ ఆదేశాల మేరకు ఆ సంస్థ వాలంటీర్లు చిరుతపల్లి వెళ్లి బాధితులకు మనోధైర్యాన్ని నింపారు. బాధితులు అట్టం కృష్ణ మూర్తికి బియ్యం, రెండు దుప్పట్లు, రెండు ప్లేట్లు, టవల్స్ రెండు, వంటపాత్రలు రెండు పంపిణీ చేశారు. సంస్థకు సంబంధించిన మండల యానిమేటర్ ఇందిర వెంకటాపురం మండల కోర్డినేటర్ గొంది హన్మంత్, గొంది కామేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

విద్యుత్ శౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు

ములుగు విద్యుత్ ఏఈ సిహెచ్. సాయిక్రిష్ణ



**ములుగు, ఆగస్టు 30, ప్రభాతవార్త :** వినియోగదారులు విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని ములుగు విద్యుత్ ఏఈ సిహెచ్. సాయిక్రిష్ణ అన్నారు, మెరుగైన విద్యుత్ అందించాలంటే వినియోగదారులు విద్యుత్ బిల్లులు ఏ నెలకానెల చెల్లించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు జీరో విద్యుత్ బిల్లుల సౌకర్యం కల్పించిందని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఏ కోశాన విద్యుత్ శౌర్యానికి పాల్పడకూడదని, విద్యుత్ శౌర్యానికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ స్తంబాలకు ఉన్న సపోర్టు వైర్లను తాకవద్దని, ప్రమాదవశాత్తు సపోర్ట్ తీగలకు కరంటు పాస్ అయి విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుందని ఏఈ తెలిపారు. గృహ వినియోగదారులు ఇంట్లో సామర్థ్యానికి మించి విద్యుత్ వస్తువులు వినియోగిస్తే షార్ట్ సర్క్యూట్ అయి అగ్ని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంటుందని ఆయన సూచించారు.

# ములుగు వార్త

## నిలిచిపోయిన భూపాల్‌నగర్ బీటీ రోడ్డు పనులు

ఇబ్బందుల్లో లోతట్టు గ్రామాల ప్రజలు

పనులు మొదలెట్టాలని అధికారులకు విజ్ఞప్తి



**ములుగు, ఆగస్టు 30, ప్రభాతవార్త :** 163 ములుగు జాతీయ రహదారి పందికుంట స్టేజ్ నుండి భూపాల్ నగర్ వరకు నిర్మించ తలపెట్టి బీటీ రోడ్డు పనులను కాంట్రాక్టర్ నిలిపివేశారు. పందికుంట స్టేజ్ నుండి భూపాల్ నగర్ వరకు సుమారు 2 కిలోమీటర్లు రోడ్డు ధ్వంసమైపోయింది. దీనితో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీటీ రోడ్డు నిర్మాణానికి సుమారు రూ. 2 కోట్ల 30 లక్షలు మంజూరు కాగా టెండర్‌లు సైతం పూర్తయినాయి. ఎన్నికల కోడ్ కారణంగా కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టలేదు. ఎన్నికల తరువాత కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇటీవల నెల రోజుల క్రితం కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. గ్రామానికి చెందిన కుల వివక్ష పోరాట సంఘం ఆధ్వర్యంలో రోడ్డు పనులు నాణ్యతాయుతంగా చేపట్టడం లేదని జిల్లా ఉన్నతాధికారులకు పత్రికాముఖంగా ఫిర్యాదు చేశారు. దీనితో గత పది రోజుల నుండి కాంట్రాక్టర్ రోడ్డు పనులు నిలిపివేశారు. ఫలితంగా భూపాల్‌నగర్ పందికుంట గ్రామస్తులతో పాటు రామచంద్రాపూర్, గుర్తూరు తండ, వెంకటేశ్వర్లపల్లె, చంద్రుతండా, కొడిశల కుంట తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు అసౌంపూర్తి రోడ్డుతో నానా అవస్థలు పడుతున్నారు. పాత బీటీ రోడ్డును తవ్వి కంకర పోసి వదిలి వేశారు. దీనితో వచ్చిపోయే వాహనాల కారణంగా దుమ్ము లేచి ప్రజలు అనారోగ్యం పాలయ్యే పరస్థితి నెలకొంది. కాలినడకన వెళ్లే ప్రజలకు కంకర గుచ్చుకుంటుండటంతో కాళ్లకు గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కాంట్రాక్టర్ చేత పనులు పున: ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మంత్రి సీతక్క ఆదేశంతో కొడిశలకుంట రోడ్డుకు మరమ్మతులు

కొడిశల కుంట బస్సు పునరుద్ధరణ

ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్థులు



**ములుగు. ఆగస్టు 30, ప్రభాతవార్త :** మంత్రి డా. సీతక్క ఆదేశంతో కొడిశల కుంట రోడ్డు మరమ్మతులు చేపట్టారు. గతంలో కొడిశల కుంటకు ఆర్టీసీ బస్సు నడిచేది. ప్రయాణీకులు లేరని ఆర్టీసీ డిపార్ట్‌మెంట్ వారు బస్సును నిలిపివేశారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి సీతక్కకు ప్రజలు బస్సును నడిపించాలని కోరగా ఆమె ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి కొడిశలకుంట బస్సును పునరుద్ధరించారు. ఈ క్రమంలో కొద్ది రోజులు ఆర్టీసీ బస్సు నడువగా ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అయితే వర్షాల కారణంగా రోడ్డు శిధిలావస్తకు చేరుకోగా ఆర్టీసీ బస్సును నిలిపివేశారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులు మంత్రి సీతక్క రోడ్డు సరిగా లేనందున ఆర్టీసీ బస్సు రావడం లేదని తెలుపగా ఆమె స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు రోడ్డు మరమ్మతు చేయాలని ఆదేశించారు. దీనితో సదరు కాంట్రాక్టర్ శుక్రవారం రోడ్డు మరమ్మతు చేపట్టారు. తమ సమస్యను సీతక్క దృష్టికి తీసుకెళ్లగానే రోడ్డు మరమ్మతులు చేయించినందుకు ఆమెకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు రుణమాఫీని వేగవంతం చేయండి





### జిల్లాలో రూ. 90 కోట్లు నిధులు ఫెండింగ్

### రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు

### రుణమాఫీ సమస్యలపై పరిష్కారానికి చర్యలు చేపట్టండి

### బ్యాంకర్లు వ్యవసాయశాఖ అధికారులు సమావేశంలో మంత్రి సీతక్క

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 2 లక్షల రుణమాఫీని వేగవంతం చేయాలని, బ్యాంకర్లు ఎవరూ కూడా రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాలులో పీవో చిత్రా మిశ్రా అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా బ్యాంకర్లు, వ్యవసాయశాఖ అధికారుల సమీక్షా సమావేశంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌లో కలిసి పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో రైతు రుణమాఫీకి ప్రభుత్వం రూ. 190 కోట్లు నిధులు విడుదల చేయగా, అందులో రైతులకు ఇప్పటి వరకు రూ. 101 కోట్లు మాత్రమే మాఫీ చేయడం జరిగిందని ఇంకా సుమారు రూ. 90 కోట్లు నిధులు ఫెండింగ్‌లో ఉన్నాయని సంబంధిత అధికారులు త్వరితగతిన రుణమాఫీ జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు రుణమాఫీ పై ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ చేపట్టిందని వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు తలెత్తితే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులో ఉన్నప్పటికీ రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో రూ. 2 ల క్షల రుణమాఫీ చేయడం జరిగిందని ఈ సందదర్భంగా ఆమె గుర్తు చేశారు. రుణమాఫీలో తలెత్తె సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కార మార్గం చూపాలని ఆమె సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ఆర్ హయంలో రూ. 76 వేల కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ములుగు జిల్లాలో పనిచేసే ప్రతి ఉద్యోగి పోటి తత్వంతో పని చేసి జిల్లాను అభివృద్ధి పధంలో నడపాలని ఆమె అన్నారు.

**సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించిన మంత్రి సీతక్క :**

మండల కేంద్రంలోని వైంజక్షన్ నుండి చేపల మార్కెట్ వరకు పంచాయతీ రాజ్ శాఖ నుండి రూ. 75 లక్షల నిధులతో సెంట్రల్ లైటింగ్ పనులను మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రూ. 30 లక్షలతో నిధులతో నిర్మించిన జెడ్పి సబ్ క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కలెక్టర్, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు

### బిసిపియు పరిరక్షణ అధికారి సుమన్

**వాజేడు, ఆగస్టు 30, ప్రభాతవార్త:** మైనర్‌పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని బిసిపియు విభాగం పరిరక్షణ అధికారి సుమన్‌అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు బాలకార్మిక నిషేధం మరియు క్రమబద్ధీకరణ చట్టం 2016 ఇతర బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిసిపియు అధికారి సుమన్, ప్రధానోపాధ్యాయులు ఆనందరావులు మాట్లాడూత చదువు మాత్రమే మనిషి జీవితానికి వెలుగునిస్తుంనది, ఎన్ని కోట్లు పెట్టినా జ్ఞానాన్ని కొనలేమని అన్నారు. విద్యార్థికి బాల్యదశే ఎంతో కీలకమైనదని, నేర్చుకునే చిన్న ఆశను ఈ వయస్సులోనే అలవరుచుకుంటారని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ అనేది ఓ సామాజిక దురాచరమని దానికి కూకటి వేళ్లతో పెకలించి వేయాలంటే సమాజం, తల్లిదండ్రులు భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. బడిలో ఉండాల్సిన పిల్లలు బాల్యంలో పనిలో బందీలుగా మారకూడదని అన్నారు. బాల కార్మిక నిషేధం మరియు క్రమబద్ధీకరణ చట్టం 2016 ప్రకారం 15 నుండి 18 సంవత్సరాలు వయస్సు ఉన్న పిల్లలు పనుల్లో నియమించడం నేరమని ఇలా పనుల్లో నియమించిన వారికి 6




నెలల నుండి 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు రూ. 50 వేలు జరిమాన విధించబడుతుందని వివరించారు. బాలలపై లైంగిక వేధింపుల చట్టం ప్రకారం లైంగిక వేధింపుల రకాలు, సురక్షిత, మరియు అసురక్షిత, స్పర్శ నేరాలకు పాల్పడిన వారికి విధించే చట్ట పరమైన చర్యలపై అవగాహన కల్పించారు. పిల్లలు ఏదైనా ప్రమాదకర పరిస్థితులు ఎదుర్కొంటున్నట్లయితే చైల్డ్ లైన్ 1098, లేదా 112, లేదా టోల్ ఫ్రీ 100 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతే లక్ష్యంగా గంజాయి సరఫరా చేస్తున్నారు

### ఏటూర్‌నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ

**వాజేడు, ఆగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణ యువతను గంజాయికి బానిసలుగా చేసి చెడగొట్టాలని చూస్తున్నారని ఏటూర్‌నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ అన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా గంజాయిని తరలిస్తూ యువతను చెడు వ్యసనాలకు బానిసలను చేస్తున్నారని, యువత చెడు వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని గంజాయి వంటి మత్తు పదార్థాలు సరఫరా చేసినా, సేవించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పి అన్నారు. శుక్రవారం ఏటూర్‌నాగారం ఏఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం రాత్రి వాజేడు మండలంలోని వాజేడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఇద్దరు వ్యక్తులు నిశేధిత గంజాయిని దారిన వెళ్లేవారికి విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారనే సమాచారంతో అక్కడికి వెళ్లగా వారు పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని అదుపులోకి తీసుకొని వివరాలు తీసుకోగా నిషేధిత గంజాయిని ఆంధ్ర ప్రదేశ్ నుండి తీసుకొని వచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసులకు తెలిపారు. వ్యసనాలకు బానిసై ఆర్థిక అవసరాల నిమిత్తం అమాయక యువతను టార్గెట్ చేసి గంజాయి వ్యాపారం చేస్తున్నారని ఏఎస్పీ తెలిపారు. నింధితుడు పొన్నాడ దుర్గా శివ, కుంజా నగేష్ ఇరువురు కూడా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు వీరి వద్ద నుండి సుమారు సీఐ15 కేజీల 670 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని దీని విలువ రూ. 3 లక్షల 91, 750 లు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సీఐ , వాజేడు ఎస్ఐ -2 హిమానియేలు పాల్గొన్నారు.



ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# గ్రామ పంచాయతీలను తనిఖీ చేసిన ఎంపీడీవో

### గార్లపాటి జోహార్ రెడ్డి



**గోవిందరావుపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని శుక్రవారం గాంధీనగర్, లక్ష్మీపురం, కర్లపల్లి, గ్రామపంచాయితీలను మండల ఎంపీడీవో గార్లపాటి జోహార్ రెడ్డి, మండల ఇంచార్జ్ ఎంపీవో కోటేశరత్ బాబుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో దోమలు ఈగలు వ్యాప్తి చెంది వ్యాధులు సంక్రమిస్తాయని లేకుంటే దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు సంక్రమిస్తాయని, గ్రామంలో ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యదర్శులకు సూచించారు. అలాగే వీధులలో మురుగునీటి కాలువలలో నీరు నిలిచిపోతే గ్రామ పంచాయతీ వారికి తెలియజేయాలని, డ్రైనేజీ కాలువలలో మురుగు నీరు నిలవుండకూడదని, కాలువల నుంచి నీరు పోయే విధంగా చూసుకోవాలని పంచాయితీ అధికారులు సిబ్బంది పారిశుద్ధ్య నిర్వహణ ముమ్మురంగా పనులు చేయాలని వీధులకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తీసివేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్, కర్లపల్లి గ్రామపంచాయితీ కార్యదర్శి శ్రవణ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**గోవిందరావుపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త :** ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్ దుంపల్లి గూడెం గ్రామానికి చెందిన మురహరి అంజలి సన్నాఫ్ సమ్మయ్య యాదలక్ష్మికి పదిహేడు వేల ఐదువందల చెక్కును అందజేశారు. అదేవిధంగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాంనగర్ గ్రామానికి చెందిన భుక్యా స్వరూప వైఫ్ ఆఫ్ కిరణ్‌కి పదిహేడు వేల రూపాయల విలువగల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరసింహ నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడద్దని పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు రుద్రబోయిన మల్లేష్ గౌడ్, దుంపల్లి గూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు, బండి రాజశేఖర్ గౌడ్, బాలాజీ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు పోరిక స్వామి, ప్రధాన కార్యదర్శి, అజ్మీర బిక్కు, అజ్మీరా లక్ష్మణ్, అజ్మీర రాజు, అజ్మీరా నరసింహ, అజ్మీరా ప్రేమ్ సింగ్, భూక్యా లాలు, గాంధర్ల రమేష్, జాటోత్ పకీర, కార్యకర్తలుపాల్గొన్నారు.

# ల్యాబ్‌లను ఆకిస్మకంగా తనిఖీ చేసిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో



**వాజేడు, ఆగస్టు 30, ప్రభాతవార్త:** వాజేడు మండలంలోని రక్త పరీక్షా కేంద్రాలను డిప్యూడి డిఎం అండ్ హెచ్‌వో క్రాంతి కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని ల్యాబ్‌లను తనిఖీ చేసిన ఆయన అనుమతి పత్రాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని ప్రైవేటు క్లీనిక్‌లను తనిఖీ చేసి మోతాదుకు మించి యాంటిబయోటిక్స్, స్టెరాయిడ్‌లు ఇవ్వవద్దని సూచించారు. మితిమీరి వద్యైం చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాజేడు మెడికల్ ఆఫీసర్ మహేందర్, ఎస్‌యువో నర్సింగరావు, హెల్త్ సూపర్‌వైజర్ కోటి రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆసుపత్రుల్లో ఫీజుల వివరాల పట్టికను ఏర్పాటు చేయాలి

## ప్రైవేట్ ఆసుపత్రుల్లో తనిఖీలు.. జిల్లా వైద్యాధికారి మురళీధర్



**మహబూబాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి జి.మురళీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం మూడు బృందాలుగా ఏర్పడి ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మురళీధర్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో సీజనల్ వ్యాదులు, కిటకజనిత వ్యాదులైన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, సంబందిత కేసులు ఆసుపత్రుల్లో నమోదు చేసి అట్టి వివరాలు జిల్లా వైద్యశాఖకు తప్పనిసరిగా అందజేయాలన్నారు. రక్త పరీక్షలు, ఆసుపత్రుల్లో పలు పరీక్షలకు సంబందించిన ఫీజు వివరాలను స్థానిక భాషలో ఆసుపత్రి ఆవరణలో అందరికి కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. ఆసుపత్రి రిజిస్ట్రేషన్ లేని వారికి నోటీసులు అందజేయడం జరుగుతుందని, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం చట్టరిత్య చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. జిల్లాకేంద్రంలో 14ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేయడం జరిగిందని, నిబందనలు ఉల్లంగించిన వాటిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటి డియంహెచ్‌వో ప్రమీల, ప్రొగ్రాం అధికారులు నాగేశ్వర్‌రావు, లక్ష్మినారాయణ, ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్‌లు రాజు, గీత, సబ్ యూనిట్ ఆఫిసర్‌లు రామకృష్ణ, శ్రీనివాస్, ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌వో మంగమ్మ, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల అప్‌గ్రేడేషన్ పనులు నాణ్యతతో చేపట్టాలి

## అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



**పాలకుర్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలం దర్దేపల్లి, కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామాలలో అంగన్‌వాడీ అప్‌గ్రేడేషన్ పనులను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు. దర్దేపల్లిలో గ్రామపంచాయతీలో ఫ్రైడే సందర్భంగా డ్రైడే కార్యక్రమం అమలు తీరును మండలస్థాయి అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల్లో చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలని, లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చదును చేయాలన్నారు. గ్రామాల్లోని పరిసరాలలోను ఇండ్లలోను దోమలు గుడ్లు పెట్టకుండా టైర్లు, పాత వస్తువులు, కూలర్లు, కొబ్బరి బోండాలు వంటివి తొలగింప చేస్తూ నిల్వ ఉన్న నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతీ శుక్రవారం చేపడుతున్న డ్రై డే కార్యక్రమ ఉపయోగాన్ని ప్రజలకు వివరిస్తూ అవగాహన పరచాలన్నారు. అలాగే విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. దోమ లార్వాపెరగకుండా మురుగు కాల్వల్లో ఆయిల్‌బాల్స్ వేయించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో దోమలను పారద్రోలేందుకు ఫాగింగ్ చేపట్టాలన్నారు.

అనంతరం కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామంలో పర్యటించి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జయంతి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి



## డీఎంహెచ్‌వో డాక్టర్ కే.లలితాదేవి

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**

వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు వాప్యించకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్‌వో డా.కే.లితాదేవి అన్నారు. శుక్రవారం డ్రైడేలో భాగంగా పలు ప్రాంతాలను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లా డుతూ వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే అవకాశమున్న అన్ని వస్తువులు, వాడని సామాగ్రి విషయంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏ కొద్దిపాటి నీరైనా 5రోజుల కంటే ఎక్కువగా నిల్వ ఉన్నట్లయితే అందులో దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉందని ఇటీవ ఆరోగ్య సిబ్బంది డ్రై డే కార్యక్రమాలు నిర్వహించినప్పుడు పాత ఇనుప సామాన్లు, పగిలిన ప్లాస్టిక్ సామాను నిల్ల ఉంచే షాపుల్లోనే సామాగ్రిలో పంక్చర్ షాపుల దగ్గర ఉన్నటువంటి పాత టైర్లు, అలాగే ఖాళీ ప్రదేశాల్లో పారవేసిన కొబ్బరి బొండాలలో కాలనీలలోని ఖాళీ ప్లాట్‌లలో దోమ లార్వాలను గుర్తించడం జరిగిందని, అందువలన సంబంధిత యజమానులు తమ తమ ఆవరణలోని పాత సామాన్లలో, టైర్లలో, ఖాళీ బాటిల్స్‌లో నీరు నిలువ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. సీజనల్ వ్యాధుల నివారణలో ప్రభుత్వ విభాగాలతో పాటుగా ప్రజలు కూడా తమ ఇళ్లలో పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా అలాగే పరిశుభ్రంగా ఉంచడం తమ వంతు బాధ్యతగా భావించి ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటిస్తూ నీరు నిల్వ ఉంచే పాత్రలన్నీ ఖాళీ చేసి ఆరబెట్టి తిరగి వాడుకోవాలని కూలర్లు, పగిలిన వస్తువుల్లో నీరు లేకుండా చూడాలన్నారు. అలాగే నీరు నిల్వ ఉండే గుంటల్లో వాడిన ఇంజన్ ఆయిల్‌లో ముంచినటువంటి గుడ్డ ఉండలను వేయాలన్నారు. దీనివలన ఆయిలన లేయర్‌ల పేర్కొని ఆక్సిజన్ అందకపోవడం వలన దోమ లార్వ దశలోనే చనిపోతాయన్నారు.

# సిహెచ్‌సిని సందర్శించిన జిల్లా కలెక్టర్

**గూడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ శుక్రవారం గూడూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా గూడూరులోని సిహెచ్‌సితో పాటు స్థానిక ఆశ్రమ పాఠశాలలు, పాఠశాలలను అయన సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. గిరిజన సంక్షేమ బాలుర, బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలను, జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్ పిల్లలతో మాట్లాడి వారికి అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల్లో స్టడీ రూమ్స్, డైనింగ్‌హల్స్, వంటగదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. పిల్లలకు అనారోగ్య సమస్యలు రాకుండా తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకొని పలు సూచనలు చేసారు. విద్యారథ్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన అందించాలని కోరారు. స్థానిక సిహెచ్‌సి సందర్శన సందర్భంగా ఆసుపత్రి ఔట్ పేషంట్, ఇన్ పేషంట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రిజిస్టర్లు తనిఖీ చేసారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో మందులు సిద్దంగా ఉంచుకోవాలని కోరారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో స్వయంగా మాట్లాడిన కలెక్టర్ ఆసుపత్రిలో వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ముందస్తు వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలని పిహెచ్‌సి వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ సందర్శన సమయంలో ఇంచార్జి తహసిల్దార్ కోమల, ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణలు వెంట ఉన్నారు.



# అర్ధనారీశ్వర రూపంలో గణపేశ్వరునికి ప్రత్యేక అలంకరణ

## శ్రావణమాసం సందర్భంగా కోటగుళ్లలో గోమాతలకు పూజలు

## చివరి శుక్రవారం ఆలయానికి పోటెత్తిన భక్తులు

**గణపురం, ఆగష్టు 30, ప్రభాతవార్త**



శ్రావణమాస ఉత్సవాలలో భాగంగా కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలోని గోశాల గోమాతలకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం భక్తులు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం గోమాతలను ప్రత్యేకంగా అలంకరించి పట్టు వస్త్రాలను పూలమాలను సమర్పించి పసుపు, కుంకుమ, గంధం చల్లి పూజలు నిర్వహించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈసందర్భంగా స్వామివారిని అర్ధనారీశ్వర రూపంలో ఎరుపు, పసుపు పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

# కాళోజీ కళాక్షేత్రం పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య



**హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:**

హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శుక్రవారం పరిశీలించారు. కాళోజీ కళాక్షేత్రంలో ఆడిటోరియం, పెయింటింగ్, టైల్స్, ఎలక్ట్రికల్, ఆర్ట్ గ్యాలరీ, ప్లంబింగ్, తదితర అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఏవైనా అదనపు పనులు ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, కుడా అధికారులు అజిత్ రెడ్డి, భీమ్ రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ డా.కడియం కావ్య

**హన్మకొండ జిల్లా బ్యూరో-హన్మకొండ:**

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవిని శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగగా కలెక్టర్‌కు ఎంపీ డా.కడియం కావ్య పూల మొక్కను అందజేశారు. వరంగల్ జిల్లా కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు మరియు కేంద్రం నుండి రావాల్సిన నిధులతో పాటు జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్‌తో ఎంపీ కూలంకషంగా చర్చించారు. ప్రధానంగా వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటు ప్రతిపాదనల ప్రగతిని గురించి ఎంపీ, కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ చరిత్రక ప్రాశస్త్యాన్ని ప్రస్ఫుటం చేసే నిర్మాణాల పరిరక్షణ విషయంలో పురావస్తు శాఖ తీసుకోబోయే చర్యల గురించి ఈ సందర్భంగా కలెక్టర్ డా, కావ్యకు వివరించారు. ప్రాధానంగా వరంగల్ కోట ప్రాంతంలో కాకతీయుల కాలం నాటి జీర్ణావస్థలో ఉన్న కట్టడాల పునర్ వైభవం దిశగా ఇప్పటికే చేపట్టిన కార్యచరణను కూడా కలెక్టర్ వివరించారు. నగరం చుట్టూ విస్తరించే గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రతిపాదనల గురించి రూపొందించిన బ్లూ ప్రింట్‌పై కలెక్టర్, ఎంపీ డా.కడియం కావ్యకు వివరించారు.



# నకిలీ పత్రాలతో మనీ లెండింగ్ లైసెన్స్ రెన్యువల్ సమర్పించిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదుకు సిఫార్సు



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** గ్రేటర్ వరంగల్ నగరంలోని ఏనుమాములకు చెందిన పస్తం సతీష్, తండ్రి రాములు అనే వ్యక్తి వరంగల్ మండలం తాసిల్దార్‌ను కార్యాలయంలో సంప్రదించి వారికి మనీ లెండింగ్ వ్యాపారం ఉందని గతంలో కూడా తహశీల్దార్ ఉత్తర్వుల మేరకు మనీ లెండింగ్ లైసెన్స్ జారీ చేశారని దరఖాస్తుతో పాటు గతంలో తీసుకున్నటువంటి మనీ లెండింగ్ లైసెన్స్ ప్రొసీడింగ్ ప్రతిని దాని మీద తహశీల్దార్ సంతకంతో పాటు కార్యాలయపు ముద్రతో తేది 29.08.2024న దరఖాస్తు సమర్పించి లైసెన్సు రెన్యూవల్ దరఖాస్తును సమర్పించినారు.

ఈ సందర్భంగా తహశీల్దారు వారు సమర్పించిన ప్రొసీడింగ్స్‌కు క్షుణ్ణంగా పరిశీలించగా అవి తహశీల్దార్ కార్యాలయం వరంగల్ నుండి జారీ కాలేదని, ఆ ప్రొసీడింగ్ పత్రంలో ఉన్నటువంటి తహశీల్దార్ సంతకం ఫోర్జరీ చేయబడిందని డాక్యుమెంట్‌ల మీద తహశీల్దార్ కార్యాలయం రౌండు సీలు ముద్ర తహశీల్దార్ స్టాంప్ కూడా కార్యాలయానికి సంబంధించినవి కావని దృష్టికి రావడంతో వెంటనే తహశీల్దార్ క్రిమినల్ కేసు నమోదుకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ టి. గోపి, మట్టేవాడకు సిఫారసు చేయడం జరిగింది. దీంతో పోలీసులు నిందితునిపై ఫోర్జరీ చీటింగ్ కేసులు నమోదు చేసి ధర్యాప్తు చేపడుతున్నామని ఇన్స్‌పెక్టర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## సభ్యత్వ నమోదుకు కృషి చేయాలి

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తిరెడ్డి**

**శాయంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త**

ప్రతి కార్యకర్త బిజెపి సభ్యత్వ నమోదుకు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలో ఎక్కువ సభ్యత్వాలు కలిగిన పార్టీ బిజెపి అని అన్నారు. ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడితేనే స్థానిక సంస్థల్లో పట్టు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, మండల అధ్యక్షుడు గడ్డం రమేష్, కార్యదర్శులు నరహరిశెట్టి రామకృష్ణ, విజయ్, నాయకులు శ్రీకాంత్, శివ, నాగరాజు, సత్యనారాయణ, సురేష్, దేవరాజ్, రాజశేఖర్, నవీన్, భాస్కర్ రెడ్డి, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు

**నగరమేయర్ గుండు సుధారాణి**

**24న నిమజ్జన ప్రాంతాల్లో ఘనంగా ఏర్పాట్లు**

**జీడబ్ల్యూఎంసి కమిషనర్‌తో కలిసి ఏర్పాట్లపై సమావేశం**



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** గణేష్ ఉత్సవాల సందర్భంగా నిమజ్జనానికి పట్టిష్ట ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో గణేష్ ఉత్సవాలు నిమజ్జనానికి బల్దియా వ్యాప్తంగా చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 66 డివిజన్‌ల వ్యాప్తంగా వినాయకచవితికి చేయాల్సిన ఏర్పాట్లతో పాటు నిమజ్జనానికి కూడా ఏర్పాట్లు చేయాలని వినాయక చవితి పండుగను రాష్ట్ర వ్యాప్తంగా వైభవోపేతంగా నిర్వహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారని గుర్తు చేసిన మేయర్ వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందజేయడం పట్ల మేయర్ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రతి సంవత్సరం బల్దియా నేతృత్వంలో అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ గణేషన నిమజ్జనం సులభంగా జరుగుటకు గాను బల్దియా పరిధిలోని హన్మకొండ, వరంగల్‌లోని 24 నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కట్ట మల్లన్న చెరువు, చిన్న వడ్డపల్లి చెరువు, కోట చెరువు, ఉరుసు గుట్ట చెరువు, బెస్తం చెరువు, పెద్ద చెరువు, అగర్తల చెరువు, బంధం చెరువు, సిద్దేశ్వర గుండం, చల్లా చెరువు, గోపాల్‌పూర్ చెరువు, భీమారం చెరువు, హసన్పర్తి పెద్ద చెరువు తదితర చెరువులలో ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. గణేష్ విగ్రహాల సునాయాసంగా నిమజ్జన నిమిత్తం 24 క్రేన్‌లతో పాటు ప్రత్యేకంగా హైద్రాబాద్‌లో ఉపయోగించే విధంగా 2 భారీ క్రేన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు. బల్దియా ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లలో శానిటేషన్, తగినంత హైమాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, బారికేడ్లు, ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. నిమజ్జనానికి ఐదు రోజుల ముందే గుర్రపు డెక్కను చెరువుల నుండి తొలగించాలని ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అంతర్గత రహదారుల్లో గుంతలను పూడ్చడంతోపాటు డస్టింగ్ వేయాలని, సానిటేషన్ పక్కాగా జరగాలన్నారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, చెరువులో నీటిమట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా సంసిద్ధంగా ఉండాలని పోలీసు బందోబస్తు, నీటిపారుదల, ఎలక్ట్రికల్, అగ్నిమాపక శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరకుండా చూడాలని మేయర్ అన్నారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ వినాయకచవితి నిమజ్జన ఏర్పాట్లకు ప్రాంతాల (నిమజ్జన పాయింట్) వారిగా వెంటనే తయారుచేసి అందజేయాలని కార్పొరేషన్‌లోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులు నిమజ్జనానికి సంబంధించిన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకొని ఉండాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కమీషనర్ సిహెచ్ రాజజేందర్ రెడ్డి, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర రాజయ్య, సిఎం హెచ్ఓ డాక్టర్ రాజేష్ ఇన్చార్జీ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, ప్రసన్న, రాణీ తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ కార్మికులకు ప్రగతి చక్రం అవార్డ్స్

**ప్రభాతవార్త-బాలసముద్రం:**

శుక్రవారం మధ్యాహ్నం వరంగల్ రీజియన్‌లోని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డుల ప్రధానోత్సవం వరంగల్ 1 డిపోలో జరిగింది. నాలుగవ త్రైమాసికంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులు వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను చేతుల మీదుగా ఉద్యోగులకు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది అందరూ కష్టపడి పని చేస్తున్నారని, రాఖీ సందర్భంగా సిబ్బంది అందరూ ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా అన్ని డిపోలలో అన్ని కేటగిరిల ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి బస్సులు నడిపి ప్రయాణికులు అందర్నీ సమర్థవంతంగా తరలించారని అత్యధిక ఆదాయం సాధించడంలో ముఖ్య భూమిక పోషించినందుకు అభినందించారు. ఈ సందర్భంగా శ్రావణమాసం ఛాలెంజ్‌లో అగ్రగామిగా వరంగల్ రీజియన్ నిలవాలని వరంగల్ రీజియన్ ఉద్యోగులు అదే స్ఫూర్తితో ముందు ముందు కూడా పని చేయాలని కోరారు. ఆర్టీసీకి ప్రయాణికులే ఆస్తి అని, వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ముఖ్యంగా మహాలక్ష్మీ పథకం అమలు తర్వాత బస్సులలో ప్రయాణించే మహాలక్ష్ములు అందరితో కూడా మర్యాదపూర్వకంగా ప్రవర్తించి ఆర్టీసీ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

2 మహాలక్ష్మీ పథకం వల్ల ఈ రీజియన్కు అదనంగా ఆదాయం వచ్చిందని అన్నారు. అవార్డు ప్రధాన ఉత్సవంలో ఉద్యోగులకు క్యాష్ అవార్డులు, ప్రశంస పత్రాలు మరియు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం(ఓ) కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ ఆర్ఎం(ఎమ్) మాధవరావు, భావురావు, కరీంనగర్ జోన్ రవీందర్, విజిలెన్స్




## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**ఐనవోలు, ప్రభాతవార్త**

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఆరు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నందనం ఆకేరు వాగులో తవ్వకాలు జరిపి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో వెళ్లి ఆరు ఇసుక ట్రాక్టర్లను, రెండు ఫిల్టర్ చేసే ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లుతో పాటు యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పోలీస్ సిబ్బంది

## నేడు శ్రీ నందీశ్వరస్వామికి అభిషేకం

**ఐనవోలు, ప్రభాతవార్త**

ప్రాచీనమైన కాకతీయుల కాలం నాటి ప్రముఖ శైవక్షేత్రమైన ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి దేవాలయంలో మొట్టమొదటి సారిగా నేడు బహుళ త్రయోదశిని పురస్కరించుకుని శ్రీనందీశ్వరస్వామి వారికి అభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు శుక్రవారం తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం వల్ల గ్రహదోషాలు, సంతాన ఫలితాలు, వివాహ దోషాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు కలుగుతాయని



శాస్త్రంలో చెప్పబడినట్లు పేర్కొన్నారు. స్వామివారి సన్నిధిలో నందీశ్వర స్వామికి అభిషేకం నూతనంగా ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ప్రతి నెల బహుళ త్రయోదశి రోజున ప్రదోష కాలంలో సాయంత్రం శ్రీనందీశ్వరస్వామి అభిషేకం జరిపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొనాలనుకున్న భక్తులు ముందుగా ఆలయం వద్ద పేర్లు, గోత్ర నామాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.



సిఐ, రవీందర్(ఏఓ), పిఓ తొమ్మిది డిపోల డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో భైరవ విగ్రహ ప్రతిష్ఠ

బచ్చన్నపేట, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :



రాష్ట్రంలోని ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటైన కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో భైరవస్వామి విగ్రహ ప్రతిష్ఠ ను విగ్రహ దాత, కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి పరమ భక్తులైన మాజీ ధర్మకర్త బీంరెడ్డి మల్లారెడ్డి కవిత దంపతుల చేతుల మీదుగా శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. అలాగే అదనపు అన్నసత్రం గదులలో పూర్ణహోమం ప్రత్యేక పూజలను భీమ్‌రెడ్డి మల్లారెడ్డి -కవిత దంపతులు నిర్వహించారు.



ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కోడూరు సిద్దేశ్వర స్వామి తమ పూర్వీకుల నుంచి సిద్దేశ్వర స్వామి పరమ భక్తులు అని, తాముకూడా సిద్దేశ్వరస్వామి భక్తులమని తెలిపారు. సిద్దేశ్వరస్వామి అభివృద్ధికోసం అనేక విధాల కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో భీమ్‌రెడ్డి మల్లారెడ్డి -కవిత దంపతుల వారసులు కుమారుడు, కోడలు శిరీష్‌కుమార్‌రెడ్డి-రమ్య, అల్లుడు కుమార్తె వెంకటేశ్వర్‌రెడ్డి-సుష్మా, మనవరాలు అదిశ్రీ శ్రేయేతి, నిదిషా, ఈవో చిందం వంశీ, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీకాంత్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఆధీనంలోకి అబ్దుల్లా బాబా దర్గా

జనగామ టౌన్, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :

జనగామ దర్గాను రాష్ట్ర వక్ఫ్‌బోర్డు టాస్క్‌ఫోర్స్ బృందం స్వాధీన పర్చుకున్నట్లు జిల్లా మైనార్టీ శాఖ అధికారి రవీందర్ తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలోని అబ్దుల్లా బాబా దర్గాలో అనధికార కార్యకలాపాలకు పాల్పడుతు కొందరు చందాలు వసూళ్లు చేస్తూ డబ్బులు ఆర్జిస్తున్నారని జిల్లా కలెక్టర్‌తోపాటు రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌కు ఫిర్యాదు అందడంతో విచారణ జరిపిన అధికారులు శుక్రవారం వక్ఫ్‌బోర్డుకు చెందిన దర్గాను జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రవీందర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వక్ఫ్‌బోర్డు టాస్క్‌ఫోర్స్ బృందం జనగామకు చేరుకుని దర్గాను తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా రెవెన్యూ ఓఎస్‌డీ మహమ్మద్ ఆసిఫ్ ఖాన్, టాస్క్‌ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సయ్యద్ ఇబ్రహీం, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మహ్మద్ రియాజ్, టాస్క్‌ఫోర్స్ టీమ్ సభ్యుడు షేక్ ఇమ్రాన్, హైదరాబాద్ వక్ఫ్‌బోర్డు సర్వేయర్ మహమ్మద్ వాజిద్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.రవీందర్, సభ్యుడు మసి ఉర్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించిన స్నేహితులు



రఘునాథపల్లి, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన నక్కల ఉపేందర్ మృతిచెందగా తనతోపాటు చదువుకున్న స్నేహితులు అందరు కలిసి ఉపేందర్ కుటుంబానికి ఆర్థికసాయంగా రూ.20వేలు అందచేశారు. ఈకార్యక్రమంలో చెరుకు రాజు, పాశం మహేందర్, జీడికంటి రాజు, దున్నపోతుల రవి, పెండ్లి యుగేందర్, పొట్లపల్లి వీరేందరన, రాసమల్ల లింగస్వామి, గువ్వరాజు, బోయిని కృష్ణమూర్తి, బోయిన యాదగిరి, నక్కల సోమరాజు, భాస్కర్, వెంకటేశ్వర్లు, తిరుపతి, పర్వతాలు, కుమారాస్వామి, అశోక్, శ్రీనివాస్, దుర్గాప్రసాద్, అశోక్, రామచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

బచ్చన్నపేట, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :



ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని సీడీపీవో రమాదేవి, సూపర్‌వైజర్ మనోహర అన్నారు. పనిచేసి పదవీ విరమణ పొందిన మండలంలోని బండనాగారం ఆయమ్మ కేసిరెడ్డిపల్లి-2 ఆయమ్మ, బోనకొల్లూరు ఆయమ్మ, ఆలింపూర్ సెకండ్ సెంటర్ ఆయాలు వెంకమ్మ, ఎల్లమ్మ, పుల్లమ్మ పదవీ విరమణ సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# సీనియర్ అసిస్టెంట్ శంకర్‌రావుకు ఘనసన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :



ఈనెల 31న పదవీ విరమణ చేయబోతున్న యూనివర్సిటీ ఉద్యోగులు వారి వారి కార్యాలయాలలో ఘనంగా సన్మానించారు. వీరిలో మహిళా ఇంజనీరింగ్ కళాల సీనియర్ అసిస్టెంట్ కె.శంకర్‌రావును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహేందర్ అధ్యక్షతన ఆచార్య వి.రామచంద్రంతో కలిసి సన్మానించారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ వీణతోపాటు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మనవత్వాన్ని చాటుకున్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :



మానవసేవే మాధవ సేవ అన్న నానుడినే స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నారు ఎస్ఆర్ఆర్ అధినేత పరిపాటి శ్రీనివాస్‌రెడ్డి. రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన మామిడాల ప్రశాంత్ హైదరాబాద్‌లో కండక్టర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్దినెలలుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రికే పరిమితమైన పరిస్థితి. ఓవైపు వైద్యంకోసం ఖర్చులు, మరోవైపు కుటుంబ పోషణకు అయ్యే ఖర్చులతో ఇబ్బందిపడుతున్నాడు. సమాచారం అందిన వెంటనే బాధితుడు ప్రశాంత్‌ను ఎస్ఆర్ఆర్ అధినేత పరిపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆస్పత్రిలో పరామర్శించి రూ.12వేలు ఆర్థికసాయం అందచేశారు. అదేవిధంగా డాక్టర్‌తో మాట్లాడి ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి నేనున్నా అంటూ భరోసా కల్పించారు. కార్యక్రమంలో లేతకుల మహేందర్‌రెడ్డి, రవీందర్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ వెల్డింగ్‌షాప్ ప్రారంభించిన ఝాన్సీరెడ్డి

రాయపర్తి, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :

స్థానిక ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఆదేశాల మేరకు రాయపర్తి మండలకేంద్రంలోని మహ్మద్ సైఫ్ అలీ ఇంజనీరింగ్ వెల్డింగ్ షాప్‌ను పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోతు హమ్యనాయక్, మండలపార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మండలపార్టీ సీనియర్ నాయకులు, ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, సోషల్‌మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# నేడు జస్టిస్ సూరేపల్లి నందా జిల్లాకు రాక

జనగామ టౌన్, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా ఈనెల 31వ తేదీ (శనివారం) జనగామ జిల్లాలో పర్యటించనున్నట్లు జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా శనివారం జనగామ జిల్లాకేంద్రానికి చేరుకుని ఉదయం 9గంటలకు లేడీ అడ్వకేట్స్ రూమ్, ఇ-లైబ్రరీని ప్రారంభిస్తారని, బ్యాడ్మింటన్ షటిల్ కోర్టు సందర్శించి, మెడికల్ క్యాంప్‌తోపాటు బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలను పరిశీలిస్తారని, అనంతరం జిల్లా జ్యుడీషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌కు అధ్యక్షత వహిస్తారని వివరించారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

తరిగొప్పుల, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :



బీజేపీ తరిగొప్పుల మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా కార్యదర్శి ధరావత్ రాజునాయక్ హాజరై మాట్లాడుతూ సెప్టెంబరు మొదటి వారం నుంచి 15వ తేదీ వరకు బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, సభ్యత్వం చేసుకునే విధానం గురించి తెలియచేస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మండలంలో అత్యధిక సభ్యత్వ నమోదు చేయించాలని కోరారు. ప్రతీ బూత్‌లో 200సభ్యత్వాలు నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొన్నె రాజు, జీల సతీష్‌యాదవ్, పెద్దబోయిన రాజు, భూక్య శ్రీకాంత్‌నాయక్, చిలువేరు వెంకటేష్, రావుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకి అనుమతి తీసుకోవాలి

తరిగొప్పుల, ఆగస్టు 30 (ప్రభాతవార్త) :



తరిగొప్పుల మండలకేంద్రంలో గణేష్ ఉత్సవాల కమిటీలు గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ అయ్యల శ్వేత తెలిపారు. శుక్రవారం ఎస్ఐ శ్వేత మాట్లాడుతూ రోడ్డుమీద లేదా ప్రజలు నడిచే దారిలో ఇరుకైన వీధులలో విగ్రహాలు ఏర్పాటు చేయరాదని, మండపం వద్ద కనీసం ముగ్గురు వలంటీర్లు 24గంటలు అందుబాటులో ఉండాలన్నారు. గణేష్ మండపం వద్ద నిర్వహించే వాలంటీర్లపేర్లను మండపం వద్ద ఒక పుస్తకంలో నమోదు చేయాలని, మండపాలను గాలి, వానకు కూలిపోకుండా పకడ్బందీగా నిర్మించాలని తెలిపారు. మండపాలలో ఎలాంటి మండేపదార్థాలు,టపాకులు ఉంచరాదని, మండపం పక్కన ఒక డ్రమ్ములో నీటిని అందుబాటులో ఉంచాలని, మండపం వద్ద కేవలం చిన్నపాటి ఒకటి లేదా రెండు బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. డీజేలకు అనుమతి లేదని, చిన్నబాక్సులు, మైకు కొరకు స్థానిక ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, మండపం ఏర్పాటు చేసిన స్థలం యొక్క యజమాని అనుమతి, విద్యుత్‌శాఖ అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. అధిక శబ్దం వచ్చేలా పాటలు పెట్టరాదని, అలాగే భక్తి పాటలను మాత్రమే ప్లే చేయాలని, రాజకీయ ప్రసంగాలు, స్లోగన్స్ లేదా ఏ వ్యక్తిని వ్యక్తుల సమూహాన్ని రెచ్చగొట్టేలా లౌడ్‌స్పీకర్లను ఉపయోగించకూడదన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

### గీతాంజలి డిజి పాఠశాలలో తెలుగు భాష

# జాతీయ క్రీడా దినోత్సవ ఉత్సవాలు

*నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త*

గీతాంజలి డిజి పాఠశాలలో తెలుగు భాష మరియు జాతీయ క్రీడా దినోత్సవ ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని గీతాంజలి డిజి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని పిల్లలకు ఎంతో చక్కగా వివరించారు. మాతృభాష తల్లిపాల వంటిది పరభాష దాది పాల వంటిది అని మాతృభాషని ఎప్పుడూ మరవకూడదని అలాగే జాతీయ క్రీడా ఉత్సవాన్ని ఉద్దేశించి భారతదేశం హాకీ యొక్క గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకి తెలియజేసిన ధ్యాన్చంద్ కృషిని మరచిపోకూడదని ధ్యాన్చంద్ పుట్టినరోజును క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులు అని మాతృభాషను అలాగే




క్రీడలను చదువులో భాగంగా కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంఒ ఉత్సాహంగా పాల్గొని తెలుగు భాష వ్యవహార భాషగా కొనసాగడానికి కృషి చేసిన మహనీయుడు గిడుగు రామమూర్తి పంతులు సేవలను వారి యొక్క కృషిని వారి మాటలతో ఎంతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి ఎంతో శ్రమకు ఓర్చుకొని నడిపించిన కార్యక్రమం అధ్యక్షులు తెలుగు విభాగం గణేష్ మరియు వారికి సహకరించిన తోటి తెలుగు సంవత్సరం బృందం రమాదేవి, రాజశేఖర్ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుని విద్యార్థులు అందరికీ తెలుగు భాష మరియు క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## రేపటి నుంచి ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఎన్నికలు

*నల్లబెల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త*



వాసవి మాత కనక్యాపరమేశ్వరి ఆలయం కీర్తినగర్ గొర్రెకుంటలో ఆ్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ వంగేటి అశోక్‌కుమార్ సమక్షంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆర్య వైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు గందె శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికలు 1-09-2024 రోజున ఉదయం10 గంటల నుండి 01:00 గంటల వరకు నామినేషన్ వేయడం జరుగుతుందని 2-09-2024 మధ్యాధ్నం 2గంటల నుండి 3గంటల వరకు నామినేషన్ల పరిశీలన 03-09-2024 ఉదయం 9గంటల నుండి 2గంటల వరకు పోలింగ్. మధ్యాహ్నం మూడు గంటలకు కౌంటింగ్ అనంతరం ఫలితాలు వెల్లడిచేయున్నట్లు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ, ఎన్నికల అధికారి, ఎన్నికల పర్యవేక్షకులుగా గంప శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా నాయకులు ప్రతినిధులు స్టేట్ కౌన్సిల్ మెంబర్లు, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్లు అన్ని మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారులు, ఆర్యవైశ్య మహాసభ కుటుంబ సభ్యులందరు పాల్గొనవలసిందిగా కోరారు.

## మార్కెట్ అభివృద్ధి పనులకు కమిటీ ఏకగ్రీవ ఆమోదం

*నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త*

నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో పలు అభివృద్ధి పనులు చేయడం కోసం చేసిన తీర్మాణాలను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్‌లో అండర్‌లైన్ వైరింగ్‌తో నూతన సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటు రైతు విశ్రాంతి భవనంలో రైతులకు కనీస వసతులు కల్పించుట, మార్కెట్ కాంపోండ్‌వాల్, గోదాములకు కలరింగ్ వేయుట ఫర్నిచర్ కొనుగోలు, వాటర్ ప్లాంట్ మార్చుట, మార్కెట్ యార్డులో ఇంటర్నెట్ సదుపాయం, మార్కెట్‌లో వృదాగా ఉన్న వస్తువుల అమ్మకంకు టెండర్ ప్రకటణ, మరుగుదొడ్ల మరమ్మత్తులు, షాపింగ్ కాంప్లెక్స్ మరమ్మత్తులు, గోడాంకు సీసీ రోడ్డు వేయడం తదితర అంశాలపై సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణం చేసింది. మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని, మార్కెట్ వైస్ చైర్మన్ హరిబాబు, కార్యదర్శి రెడ్డి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## బాలాజీ టెక్నో స్కూల్లో ఎన్‌సిసి అధికారి పర్యటన

*నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణం లక్నేపల్లిలో గల బాలాజీ టెక్నో స్కూల్లో ఎన్‌సిసి పదోవ బెటాలియన్ అధికారి కల్నల్ రామదురై శుక్రవారం పర్యటించారు. ఎన్‌సిసి పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ట్రూప్ నెంబర్(06) బాలాజీ టెక్నో స్కూల్‌ని సందర్శించారు. బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ మరియు బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పి.రాజేంద్రప్రసాద్ అధికారిని స్వాగతించారు. ఎన్‌సిసి ఆర్టివిటీస్, అటెండెన్స్ రిజిస్ట్రార్స్, ట్రైనింగ్ రిజిస్టర్ పరిశీలించారు. విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, ప్రతిభను అధికారి మెచ్చుకున్నారు. ఎన్‌సిసి వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఎన్‌సిసి క్యాడేట్స్ విద్యార్థులందరికీ ఆదర్శంగా నిలుస్తూ మంచి పౌరులుగా ఎదగాలని సూచనలు ఇచ్చారు. ఎన్‌సిసిలో చేరడం అంటేనే ఒక క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని ఎన్నుకోవడమని, వ్యక్తులు క్రమశిక్షణగా ఉంటే సమాజం కూడా బాధ్యతాయుతంగా తయారువుతుందని, ఎన్‌సిసిలో ఉండడం వల్ల బాధ్యత గల పౌరులుగా ఎదిగుతారని ఎన్‌సిసి పదవ బెటాలియన్ అధికారి రామదరై అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ టెక్నో స్కూల్ ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ యండి రియాజుద్దీన్, ఎన్‌సిసి క్యాడేట్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఆర్ఐ నరేందర్

*నెక్కొండ, ఆగస్టు 30, ప్రభాతవార్త*

నెక్కొండ మండలంలోని మహబూబ్ నాయక్ తండా గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమానికి గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఐ నరేందర్ హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొవాలని ప్రశ్నించే హక్కులను సాధించుకోవాలని హక్కులతో పాటుగా బాధ్యత కలిగి ఉండాలని అంబేద్కర్ కలగన్న సమ సమాజానికి నిర్మించాలని అంటరాని తనం నిర్మాలనలో భాగస్వాములు కావాలని సమానత్వం పాటించాలని వివక్షతకు గురి చేయరాదని అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలని పేద ప్రజల పక్షాన నిలబడాలని సమాజాన్ని చైతన్యపరచాలన్నారు. అనంతరం పౌర హక్కుల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంయు రత్నమాల, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల యాదగిరి, ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి కే నాగార్జున, హెచ్‌డబ్ల్యూఓ ఎన్, రాజేంద్రప్రసాద్, ఏఈఓ రాజులోచన్, జూనియర్ అసిస్టెంట్ రాజేష్, ఏఎన్‌ఎం నాగలక్ష్మీ, అంగన్వాడీ టీచర్ సైదమ్మ, సిఆర్‌పి దేవేందర్, కారోబార్ నరేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### ద్వారకపేటలో శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర కళ్యాణము,

# శ్రీలక్ష్మీ సుహాసిని పూజా కార్యక్రమములు

*నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త*

ద్వారకపేట శ్రీ రుక్మిణి సత్యభామసమేత శ్రీవేణుగోపాల స్వామి, కళ్యాణ మహోత్సవము మరియు సామూహిక లక్ష్మి సుహసిని పూజా కార్యక్రమము శుక్రవారం దిగ్విజయంగా పూర్తి ఐనది తోలుతా ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు వారి ఆధ్వర్యంలో శ్రీధరాచార్యులు విశ్వక్సేన పూజ, కంకణ పూజ అనంతరం స్వామి వార్లకు కళ్యాణ మహోత్సవము దిగ్విజయంగా పూర్తి ఐనది. అనంతరం సామూహిక లక్ష్మి సువాసిని పూజ కార్యక్రమంగా ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఉదయం 5గంటలకు సుప్రభాత సేవా, ఉదయం 6గంటలకు శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి వారికి అభిషేకం, మహా తిరుమంజనం, సహస్రనామార్చన, ప్రాభోధికము, మంగళాశాసనం, శాత్తుముర్తై తదనంతరం



ప్రత్యేక అర్చనలు జరిగాయి. ఎంతో ప్రాధాన్యత కలిగిన రుక్మిణి కళ్యాణముతో పాల్గొనే అవకాశం చాలా అరుదు, ఇట్టి అవకాశం ఈ శ్రావణ మాసంలో మన నర్సంపేట పట్టణ ద్వారకపేటలోని ద్వారక శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర దేవస్థానం వారు కల్పించాడము జరిగిందని శ్రీధరాచార్యలు భక్తులను ఉద్దేశించి చెప్పారు. లక్ష్మి సుహసిని పూజ కార్యక్రమంలో భాగంగా 108 మంది ముత్తైదువులని లక్ష్మీ సకవరూపిణులుగా భావించి వారందరిని ఒకే చోట వే చేయించి వేద పండితులు హోమాది శ్రీసూక్త పఠనము మరియు శ్రీలక్ష్మి సహస్త్రనామ స్త్రోత్ర పారాయణము నిర్వహిస్తూ 108మంది ముత్తైదువులని నూతన వస్త్ర పుష్ప, ఫల, కుంకుమ చందనాదులతో సత్కరించడం జరిగింది. లక్ష్మి సుహాసిని పూజ చేసేవారికి చూసే వారికి కూడా ఎంతో భాగ్యము, పూజా కార్యక్రమముని తిలకించేవారి కుటుంబంలో ఎల్లపుడూ ఆయ:ఆరోగ్యములు, అష్టఐశ్వర్యములు, పుత్ర పౌత్రాభివీద్ధి భోగ భాగ్యములు వృద్ధి అగునని చివరగా అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గందం నరేందర్ గుప్త, మూరుగు సాంబయ్య గౌడ్, నంధ్యాల సురేష్ రెడ్డి, గాండ్లోజు భాష్కర్, పావని, వేణు, గోపకానీ వెంకటేశ్వర్లు, తోట అశోక్ వరంగంటి ప్రభాకర్, కాసజు శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

# సీఐటీయు ఆద్వర్యంలో సంతకాల సేకరణ

*భూపాలపల్లి, ఆగస్టు30, ప్రభాతవార్త*

కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆద్వర్యంలో శుక్రవారం కేటికే 1వ గని వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం గని అధికారి యాసిన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంపేటి రాజయ్య మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన లాభాలను ఇప్పటికి వరకు ప్రకటించ లేదని అన్నారు. ప్రతి ఏటా మాదిరిగా కార్మికులకు లాభాలలో వాటాను 35 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. కోలిండియాలో 2011లో చేసుకున్న ఒప్పందం ప్రకారం అలవెన్స్‌లపై ఐటీ మాఫీ చేయాలని కోరారు. ఈ ఒప్పందంను



అమలుచేయనందున సింగరేణి కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగినప్పటికి ఇప్పటి వరకు స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించనందున కార్మికుల సమస్యలు అనేకం పరిష్కారం లభించటం లేదన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి చాలా రోజులు గడచినా నేటి వరకు ఆయా సంఘాలకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల హోదాను కల్పించనందున యాజమాన్యంతో ఒప్పందాలు జరగటం లేదన్నారు. సింగరేణి సంస్థకు ఇతర ప్రభుత్వరంగ సంస్థలు బకాయి పడిన మొత్తాలను చెల్లించనందున అప్పుల వలయంలో చిక్కుకుందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల విషయంలో కోల్‌బెల్ట్ ప్రాంతానికి చెందిన ఎంఎల్‌ఎలు సైతం పట్టించుకోవటం లేదన్నారు. కేటికే 1వ గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, నారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఉండాలి

**-మెనూ ప్రకారం పుష్టికరమైన ఆహారం అందించాలి**

**-గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఏ పీవో**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం పుష్టికరమైన ఆహారంతో పాటు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధనలతో పాటు వారి ఆరోగ్యం పట్ల సంబంధిత హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని డార్మెటరీ బ్లాక్, కిచెన్ షెడ్డు కూరగాయలు, పాఠశాల లోపల బయట తరగతి గదులు టాయిలెట్లు, బాత్రూంలు, నిర్వహణ, పాఠశాల ఆవరణ సరిగ్గా ఉన్నది లేనిది పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారాన్ని ఆయన పరిశీలించి, మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ .. వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థుల పట్ల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్‌లు, వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, వాతావరణం మార్పు వలన సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున పిల్లల యొక్క ఆరోగ్యంలో మార్పులు సంబవిస్తాయని గమనిస్తూ ఉండాలని, ఎవరైనా పిల్లలు అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. పాఠశాలల్లో ముఖ్యంగా విద్యార్థినిలకు ఇబ్బందులు కలుగకుండా టాయిలెట్, మంచినీరు, బాత్రూమ్స్, కరెంటు, ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్‌లు, తప్పనిసరిగా ఉండాలని అన్నారు. పిల్లలు రాత్రిపూట బయటకు రాకుండా చూడాలని, విషపూరితమైన క్రిమి, కీటకాలు, పాములు, తేళ్ళు సంచరిస్తూ ఉంటాయని సంబంధిత సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఆయన సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, రాత్రిపూట చదివించడానికి ప్రత్యేకంగా ఉపాధ్యాయులు స్థానికంగా ఉండాలని, విద్యార్థినిలకు వారికి సంబంధించిన సబ్జెక్టులలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని అన్నారు. ఐదవ తరగతి, 8వ తరగతి, పదవ తరగతి విద్యార్థినిలకు గణితం సబ్జెక్టు బోధిస్తున్న అంశాలను ఆయన పరిశీలించి తప్పకుండా విద్యార్థినిలకు పూర్తిస్థాయిలో అర్థమయ్యేలా గణితం బోధించాలని అన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధన తీరును పరిశీలించి సబ్జెక్టు టీచర్లుబోధిస్తున్న పాఠాలు అర్థమవుతున్నది లేనిది విద్యార్థినిలకు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేసే హెచ్‌ఎంలు, వార్డెన్‌లు, సబ్జెక్టు టీచర్‌లుపనిచేసే సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలని, స్థానికత పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పదవతరగతి పిల్లల చేత కంప్యూటర్లకు సంబంధించి అంశాలను పరిశీలించి, ఐదవ తరగతి పిల్లల చేత గణితంలోని అంశాలను విద్యార్థినిల చేత చెప్పించి ప్రతి పిల్లలకు తప్పనిసరిగా గణితం సబ్జెక్టులో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు, ఎక్కాలు బోర్డుపై వ్రాయించి సంతృప్తి వ్యక్తం చేశారు. తప్పనిసరిగా వచ్చే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో మంచినీరు, టాయిలెట్స్, బాత్రూంలు, గోడలు బ్లీచింగ్ కోరిన్‌తో శుభ్రం చేయించాలని హెచ్‌ఎంకు ఆదేశించారు. పాఠశాల ఆవరణ చుట్టూ ప్రతి రోజు శుభ్రం చేయాలని అందుకు హెచ్‌ఎం వార్డెన్‌లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం సుభద్ర,ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉపయోగం

**- మణుగూరులో సిద్ధ ఈకేవో బైక్ షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*

ఎలక్ట్రికల్ బైక్‌ల వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉపయోగం ఉంటుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలో సిద్ధ ఈకేవో తేజస్ కంపెనీ ఎలక్ట్రిక్ బైక్‌ల షోరూమ్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఎలక్ట్రికల్ బైక్‌ల వలన ఖర్చు తుక్కువగా ఉంటుందని, వాతావరణ కాలుష్యం కూడా ఉండదని అన్నారు. రైతులకు, ఉద్యోగులకు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారికి ఖర్చు తక్కువ అవుతుందన్నారు. మారుమూల ఏజెన్సీలో షోరూమ్ ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ యాజమాన్యం, పలు రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ షోరూమ్‌ల నిర్వాహకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

# సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం

*భూపాలపల్లి, ఆగస్టు30, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఎన్జీవోస్ కార్యాలయంలో జేఏసీ చైర్మన్ బూరుగు రవి ఆద్వర్యంలో తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ భాగస్వామ్య సంఘాల ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర జేఏసి ఆదేశాల మేరకు ఈ సమావేశంలో ఉద్యోగుల పాలిటి శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ సీపీఎస్ విధానంకు నిరసనగా సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన ప్రదర్శన చేపట్టాలని కమిటీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగస్వామ్య సంఘాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాలని జేఏసి చైర్మన్ బూరుగు రవి కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు సామ్యేల్, రేగూరి సుభాకర్‌రెడ్డి, బానోత్ సేవానాయక్, దశరధరామారావు, ఠాకూర్ జ్ఞానేశ్వర్‌సింగ్, శనిగరం రమేష్, అయిత తిరుపతి, భార్గవ్, రాంబాబు, శివ, స్వప్న, ఉమాదేవి, కల్పన, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కందుల పాపారావు

*బోనకల్, ఆగస్టు30, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ని బోనకల్ మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందుల పాపారావు మర్యాదపూర్వకంగా డీఎస్ఎస్ భవన్ మాసబ్ ట్యాంక్‌లోని తమన యొక్క కార్యాలయం ఎదురుగా శుక్రవారం హైదరాబాదులో కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు నా వంతు సహాయ సహకారాలు అందించి అర్హత కలిగిన వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అర్హత కలిగిన గీత కార్మికులకు అతి కొద్ది రోజుల్లో నూతన పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని ప్రమాదవశాత్తు గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియారూ. 5లక్షలు పెంచడం జరిగిందని, గీత కార్మికులకు ప్రభుత్వమే సబ్సిడీ ద్వారా చెక్కులను పంపిణీ చేస్తుందని తెలిపారు.

# దుమ్ముగూడెం మండలంలో సుడిగాలి పర్యటన చేసిన పొదెం వీరయ్య

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య దుమ్ముగూడెం శుక్రవారం సుడిగాలిపర్యటన నిర్వహించారు. తొలుత దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పొదెం వీరయ్యను సాదరంగా ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం అమ్మవారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి దుమ్ముగూడెం పీహచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డిని అడగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రోగుల వద్దకు వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఈ రెండునెలలు వైద్యఆరోగ్య సిబ్బంది, ప్రజా ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండిప్రజలకు వైద్యసేవలందించాలనిఆయన తెలిపారు. గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనుల పట్ల శ్రద్ధ తీసుకుని ఎప్పకటికప్పుడుపల్లెలు పరిశుభ్రంగాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని దుమ్ముగూడెం ఎంపీడీవోను చరవాణి ద్వారా ఆదేశించారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకై మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

**-వన మహోత్సవ లక్ష్యాల పూర్తికై చర్యలు తీసుకోవాలి**

**-మహిళా శక్తి పథకం అమలుకు పకడ్బందీ చర్యలు**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



*మహబూబాబాద్,ఆగస్టు30,ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధుల నియంత్రణకై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జిల్లాలో విషజ్వరాలు ఎక్కువగా నమోదయ్యే గ్రామాలు, పట్టణాలు, వార్డుల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, గిరిజన, మైనార్టీ వసతిగృహాల్లోని విద్యార్థులకు షెడ్యుల్ ప్రకారం వైద్యపరీక్షలు చేయాలన్నారు. ప్రజలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని చర్యల తప్పవన్నారు. మున్సిపల్ పరిధిలో విషజ్వరాల నియంత్రణపై తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాలకు కేటాయించిన ప్లాంటేషన్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళాశక్తి పథకం అమలుకు సంబందిత అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స వ్‌టోప్పో, డిఆర్‌డిఓ మధుసూదన్ రాజు, జిల్లా వైద్యాధికారి మురళీధర్, డిపిఓ హరిప్రసాద్, జిల్లా వెల్ఫేర్ అధికారి వరలక్ష్మి, బిసి వెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి, సిపిఓ సుబ్బారావు, నర్సింహమూర్తి, సురేష్, డిఏఓ విజయనిర్మల, డిహెచ్‌ఎస్‌ఓ మరియన్న, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదులు, సంబందిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాదులు దూరం

*మరిపెడ,ఆగస్టు30,ప్రభాతవార్త*




వ్యక్తిగత పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాదులు దూరమవుతాయని డాక్టర్ రవి న్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని 11,15వ వార్డులతో మండలంలోని పాటు భూక్యతండా, ఉల్లెపల్లి, దక్నతండా, తానంచెర్లలో ఆరోగ్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రజలు ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఈగలు, దోమల ఆవాసాలు పెరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛమైన నీటిని త్రాగాలని, ఆహారపదార్థాలు వేడిగా ఉన్నప్పుడు తినాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్నిరకాల పరీక్షలు చేయడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఆరోగ్య శిభిరాల్లో 250మందికి రక్తనమూనాలు సేకరించి మందులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, మల్టీలెవల్ హెల్త్ ప్రొవైడర్లు సాయిశ్రీ, ఝాన్సీ, సిరి, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, ఏఎన్‌ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ టాలెంట్ ఒలంపియడ్ పరీక్షలో యజ్ఞేష్‌కు బంగారుపథకం

*మహబూబాబాద్,ఆగస్టు30,ప్రభాతవార్త*

మున్సిపాలిటికేంద్రంలోని ఏకశీల ఏంజెల్స్ స్కూల్‌లో జరిగిన ఇండియన్ టాలెంట్ ఒలంపియడ్ మాథ్స్, సైన్స్‌టెస్టుల్లో ఏకశీల ఏంజెల్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి దేశబోయిన యజ్ఞేష్ కృష్ణ జాతీయ స్థాయిలో బంగారుపథకం సాధించాడు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు దేశబోయిన రాధాకృష్ణ-కవితలు తమ కుమారుడు బంగారు పథకం సాధించడం గర్వంగా ఉందన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి విద్యార్థికి మెడల్స్, సర్టిఫికెట్‌తో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇతన్ని ఆదర్శంగా తీసుకొని 2024-25 విద్యా సంవత్సరంలో మరింత మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించాలని తెలిపారు. ఇంచార్జ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

**-టిఎన్‌జివోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు30,ప్రభాతవార్త*



సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినాన్ని జయప్రదం చేయాలని జిల్లా టిఎన్‌జివోస్ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న అమరవీరుల స్థూపం వద్ద ఉదయం 10గంటలకు ఉద్యోగ ఉపాద్యాయ జేఏసి సభ్యులందరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉద్యోగ సంఘాల భాద్యులు మహ్మద్ రఫి, ఎస్.మల్లారెడ్డి, యాకుబ్, చించు శ్రీశైలం, బలాష్టి రమేష్, కల్లెం వెంకట్‌రెడ్డి, రామోజినాయక్, యాకుబ్, రోహిత్, వేల్పుల శ్రీనివాస్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆవాస జిల్లా అధ్యక్షులుగా తల్లాడ వెంకట రామారావు

*మరిపెడ,ఆగస్టు30,ప్రభాతవార్త*



మండలంలోని అబ్బాయి పాలెం గ్రామానికి చెందని ప్రముఖ వ్యాపారవేత్త తల్లాడ వెంకట రామారావును ఆర్యవైశ్య సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఆర్యవైశ్య భవనంలో సంఘం కార్యదర్శి, ఎన్నికల కన్వినర్ వగేటి అశోక్‌కుమార్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ల నర్సింహరావు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. అందరి అభిప్రాయం మేరకు తల్లాడ రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, అనిల్, నాగేశ్వర్‌రావు, గోవర్ధన్, శ్రీను, ప్రసాద్, లక్ష్మీకాంత్, కాంతారావు, వేణు, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫి పథకంపై కుటుంబ నిర్ధారణ

**-జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**

*మహబూబాబాద్,ఆగస్టు30,ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫి పథకంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి రైతు రుణమాఫి కాని, కుటుంబ నిర్ధారణ జరగని రైతుల వివరాలు సేకరించి రైతుభరోసా యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ వివరాలను సంబందిత వ్యవసాయ అధికారికి ఇవ్వాలన్నారు. రుణమాఫి కాని రైతులు వ్యవసాయ అధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## వీరభద్రస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మివ్రతాలు

*కురవి,ఆగస్టు30,ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని భద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా వేదమంత్రోచ్ఛరణల మధ్య సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు బాలకృష్ణ, శ్రీకాంత్‌శర్మలు మాట్లాడుతూ వరలక్ష్మివ్రతాన్ని ప్రతియెటా రెండవ శ్రావణమాసం రెండవ శుక్రవారం రోజు నిర్వహించుకుంటారని అందరికి వీలుకాని పక్షంలో చివరి శుక్రవారం నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయ వేదపండితులు గణపతి పూజ, మహాలక్ష్మి ఆరాధన, దూపదీప నైవేద్యం అష్టోత్తర శతనామాలతో మంత్రపుష్పంతో అమ్మవారి వరలక్ష్మి వ్రతం పూర్తి అవుతుంది. అనంతరం వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలకు ఆశీర్వాదాలు ఇచ్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్‌ఎంఎంఎస్ పుస్తకాల అందజేత

*మహబూబాబాద్ రూరల్,ఆగస్టు30,ప్రభాతవార్త*




తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి సమితి ఆధ్వర్యంలో జమాండ్లపల్లి జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఎన్‌ఎంఎంఎస్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు సమ్మెట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదర్యాన్ని కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అన్నిరకాలుగా సహాయం అందించేలా ఉద్దేశ్యంతో పుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియెట్ వరకు ప్రతి సంవత్సరం రూ.12వేల చొప్పున స్కాలర్‌షిప్ వస్తుందని విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయబృందం వెంకటేశ్వర్లు, బ్రహ్మం, సైదులురెడ్డి, శ్రీవాణి, శ్యామ్, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

*మహబూబాబాద్,ఆగస్టు30,ప్రభాతవార్త*

జిల్లాలోని బయ్యారం మండలకేంద్రంలోని శ్రీరామ పాలి క్లినిక్‌పై వార్త దినపత్రికలో వచ్చిన 'పేరుకు మాత్రమే ఎంబిబిఎస్ వైద్యురాలు, వైద్యం చేస్తున్నదంతా బిఎఎంఎస్ వైద్యుడు అనే కథనానికి స్పందించిన జిల్లా వైద్యధికారి జి.మురళిధర్ స్పందించారు. శుక్రవారం బయ్యారంలోని సదరు శ్రీరామ పాలి క్లినిక్‌ను సందర్శించి తనిఖీ చేశారు. బిఎఎంఎస్ వైద్యులు కేవలం ఆయుర్వేద వైద్యం మాత్రమే చేయాలని హెచ్చరించారు. సదరు క్లినిక్‌కు తాకిధులు ఇచ్చినట్లు తెలిపారు.

## పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయండి

*గార్ల, ఆగష్టు30 ప్రభాతవార్త:*



ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విదానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తు సెప్టెంబర్1 పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని టిఎస్‌సిపిఎస్ ఈయు గార్ల మండల అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాదావత్ శ్రీను, ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతు సెప్టెంబర్1న జిల్లా కేంద్రంలో టిఎస్ సిపిఎస్ ఈయు ఆద్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పిఎఫ్ఆర్డిఏ చట్టం ప్రకారం ఉద్యోగులకు అమలవుతున్న సిపిఎస్ విధానం పదవీవిరమణ తదుపరి కనీసపెన్షన్ అందకుండా సామాజిక ఆర్థిక, భద్రత లేకుండా చేసిందని ఆవేధన వ్యక్తం చేశారు. 2004 సెప్టెంబర్1 నుండి అమలు అవుతున్న ఉద్యోగులకు శాపంగా మారిన దినంను పెన్షన్ విద్రోహ దినంగా పరిగణిస్తు జిల్లా కేంద్రంలో సాయంత్రం4.40ని.లకు నిరసన ప్రదర్శనలు ప్రారంభమవుతాయని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేసి సుమారు 1లక్ష 70వేల ఉద్యోగుల కుటుంబాలలో ఆర్థిక వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరసన ప్రదర్శన కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాళోత్ శివనాయక్, ఈరునాయక్, భోజ్యానాయక్, హిరాలాల్, భాస్కర్, నాగేశ్వరావు, రాము, రమేష్, నరేష్, వీర్య, సంతులాల్, శ్రీనివాస్, పడ్యీ, శివ, వీరభద్రం, కోటయ్య, రవి, నరేందర్, మంగిలాల్, బాసు, తదితరులున్నారు.

## మాజీఎంపిపికి తృటిలో తప్పిన ప్రమాదం

*గార్ల, ఆగష్టు30 ప్రభాతవార్త:*



మాజీఎంపిపి మూడ్ శివాజీచౌహన్ కారు అదుపుతప్పడంతో సమీపం పొలాల్లోకి దూసుకెళ్ళడంతో తృటిలో ప్రమాదం తప్పిన సంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. మండల పరిధిలో పినిరెడ్డిగూడెం నుండి సీతంపేట వైపుగా రహదారిపై కారులో వెళ్తుండగా శేరిపురం సమీపంలో ఎదురుగా వస్తున్న మహిళను తప్పించబోయి అదుఎపుతప్పి సమీప పొలాల్లోకి దూసుకెళ్ళింది. ప్రయాణిస్తున్న డ్రైవర్‌తో సహ నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పొలాల్లోకి దూసుకెళ్ళిన స్కార్పియోను జెసిబిల సహాయంతో బయటకు తీసారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

*నల్లబెల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త*



నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి మరియు నాయకుడు పెరుగు కృష్ణమూర్తి తండ్రి పెరుగు రాంచంద్రు గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం ఆయన సంవత్సరికం కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఓదెల రవి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి తీప్పరపు రాంబాబు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు పెంట శివ, యూత్ అధ్యక్షుడు ముట్నేని చంద్రశేఖర్, మాజీ వార్డ్ మెంబర్ ముస్కుల శ్రీనివాస్ రెడ్డి, అజ్మీరా మోహన్, బానోతు అశోక్, ముక్కిస రాంబాబు, పెరుగు లక్మయ్య పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయున్ని మరువరు

*దుగ్గొండి, ఆగస్టు 30, ప్రభాతవార్త*



అంకిత భావంతో పని చేసిన ఉపాధ్యాయున్ని విద్యార్థులు ఎప్పుడు మర్చిపోరని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి పాఠశాల ఉపాధ్యాయుడు పాలకుర్తి మల్లయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముందుగా ఉపాధ్యాయున్ని మెమోంటో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందించిన వారిని ఎప్పుడు మదిలో ఉంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి ఎంఎన్ఓ వెంకటేశ్వర్లు, నాచినపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి లక్ష్మి, పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు ఎంఏ అజీజ్, ప్రధాన కార్యదర్శి పోలోజు భిక్షపతి, ఉపాధ్యాయులు పరుపాటి సుధాకర్ రెడ్డి, రవికిరణ్, రఘు, ఈదుల వీరస్వామి, పద్మ శ్రీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ రవీందర్ కు సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 30 ప్రభాతవార్త :*



విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారి కార్యాలయంలో కార్పెంటర్‌గా పనిచేస్తున్న కె.రవీందర్‌ను కార్యాలయంలో అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి అధ్యక్షతన రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి శాలువా, జ్ఞాపికతో సన్మానించారు.

## నిందితులకి శిక్షపడే విధంగా పటిష్టంగా దర్యాప్తు పూర్తిచేయాలి

*మహబూబాబాద్, ఆగష్టు30 ప్రభాతవార్త:*




గంజాయి కేసులో నిందితులకి సరియైన శిక్షపడే విధంగా పటిష్టంగా దర్యాప్తు పూర్తి చేయాలని నార్కోటిక్ డిఎస్పి సైదులు అన్నారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరక్టర్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా ఎస్పి సధీర్‌రాంనాథ్ కేకన్ ఆద్వర్యంలో శుక్రవారం టౌన్‌పోలీస్‌స్టేషన్ కాన్ఫరన్స్ హల్ నందు గంజాయి, మాధకద్రవ్యాలు నిర్మూలనే లక్ష్యంగా జిల్లాపరిధి పోలీస్ అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో నార్కోటిక్ డిఎస్పి సైదులు పాల్గొని తగు సూచనలు, సలహాలు చేసి మాట్లాడుతు గంజాయి కేసులో నిందితులకు శిక్షపడే విధంగా దర్యాప్తు పూర్తి చేయాలని, గంజాయి జోలికి పోవాలంటే నిందితులకు ఒంట్లో వనుకుపుట్టాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గంజాయి, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు వివరిస్తు అవగాహన కలిగించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా, వాడకంపై చాలా కఠినంగా వ్యవహరిస్తుందని డిఎస్పి అన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా సామూహిక వరలక్ష్మీవ్రతం

*తొర్రూరు,ఆగష్టు 30, ప్రభాతవార్త*



శ్రావణమాసంలో ప్రతి సంవత్సరం వరలక్ష్మిమాతకు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం అబినందనీయమని పాలకూర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ అనుమాండ్ల ఝాన్సి రెడ్డి అన్నారు. శ్రావణమాసంలో చివరి శుక్రవారమైనందున మరళికృష్ణమందిరంలో సుందర సత్సంగ మాతృమండల అధ్యక్షురాలు మాశెట్టి జమున ఆధ్వర్యంలో వరలక్ష్మిమాతకు సామూహిక కుంకుమార్చన నిర్వహించగా, ఈ కార్యక్రమ ప్రత్యేక పూజలో ఝాన్సీ రాజేందర్‌రెడ్డి పాల్గొని మహిళలకు అమ్మవారి దగ్గర పూజించిన గాజులను వితరణ చేశారు. అనంతరం ఆమే మాట్లాడుతూ....ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో ఆలయం అభివృద్దికి కృషిచేస్తామన్నారు. ఇటీవల అమెరిక వెళ్ళినప్పుడు అక్కడ వరలక్ష్మి వ్రతం అచరించమని, తిరిగి ఇక్కడ సామూహిక పూజకార్యక్రమంలో పాల్గొనడం అమ్మవారి అనుగ్రహంగా భావిస్తున్నామన్నారు. సామూహిక కుంకుమార్చన పూజలో పాల్గొన్న భక్తులకు ఝాన్సి రెడ్డి పసుపు కుంకుమను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుందర సత్సంగం నిర్వాహకులు ఏ మోహన్‌రెడ్డి, రఘుపతి ,లక్ష్మినారాయణ, అన్నపూర్ణ, మున్సిపల్ వైస్ చైర్మెన్ జీనుగు సురేందర్‌రెడ్డి, కృపాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై కూలిన భారి వృక్షం

*కురవి,ఆగష్టు30,ప్రభాతవార్త*



ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలోని తాళ్లసంకీస శివారు బిల్యతండా వద్ద మహబూబాబాద్ - ఖమ్మం ప్రధాన రహదారిపై భారీ వృక్షం కూలింది. దీంతో వాహనదారులు, ఆర్టీసి బస్సు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో మహబూబాబాద్-ఖమ్మం మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. సంబందిత సిబ్బంది స్పందించి రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్టును తొలగించారు. దీంతో రాకపోకలు పునప్రారంభం అయ్యాయి. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని డ్రైవర్‌లు కోరుతున్నారు.

## హైడ్రా హర్షించదగిన విషయమే

*గార్ల, ఆగష్టు30 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం హైదరాబాద్‌లో చేపడుతున్న హైడ్రా కార్యక్రమం హర్షించదగిన విషయమేనని విశ్వసమాజం కోకన్వినర్ గిన్నారపు మురళి తారకరామారావు శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం హైదరాబాద్‌లో ప్రభుత్వ స్థలాల్లో, చెరువు భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్సివేసి సదరుభూములను ప్రభుత్వం స్వాదీనం చేసుకోవడం స్వాగతిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టిన హైడ్రా కార్యక్రమం తరహాలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా టెడ్రాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. టెడ్రాను స్వాగతిస్తు 31న శనివారం మండల కేంద్రంలో విశ్వ జంపాల న్యాయవాద కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈవిషయంపట్ల ఆసక్తి కలిగిన ప్రజలు, ప్రముఖులు, విద్యావేత్తలు, వివిధ రాజకీయపార్టిల, ప్రజాసంఘాల, కులసంఘాల నాయకులు హజరుకాగలరని విజ్ఞప్తి చేశారు.

# సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలి

*గంగారం, ఆగస్టు 30, ప్రభాతవార్త*

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంపూర్ణ రుణమాఫీని అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఇల్లా అధ్యక్షుడు పూనెం ప్రభాకర్ కోరారు. సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గంగారం తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రుణమాఫీకి సంబంధించి ఇంకా 40 శాతం మంది అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తించలేదని ఆరోపించారు. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం పలు షరతులు విధించడం విచారకరమన్నారు. ఎలాంటి షరతులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసి నూతన పంట రుణాలు ఇవ్వాలని కోరారు. రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించే చట్టాలను తీసుకురావాలన్నారు. కార్పోరేట్ కంపెనీలకు కోట్లల్లో బకాయిలు రద్దు చేస్తూ ట్యాక్సులు మినహాయింపు



ఇవ్వడం లాంటి ఎన్నో ప్రోత్సాహకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టె రైతన్నలకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈక భిక్షం, కురసం రంగన్న, వీరస్వామి, బాలు, సురేష్, అశోక్ పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

*కేసముద్రం, ఆగస్టు 30, ప్రభాతవార్త*



మండలలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, ఎస్ఐ మురళీధర్‌రాజులు కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గణపతి ఉత్సవ కమిటీలతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలో గణపతి మండపాలను ఏర్పాటు చేసేవారు పోలీస్ శాఖ నుండి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని అన్నారు. మండపాల వద్ద సౌండ్ బాక్సులను రాత్రి 10 గంటల వరకే ఉపయోగించాలన్నారు. గణపతి విగ్రహాలను రహదారులపై ఏర్పాటు చేయవద్దని, బ్యానర్లు, ఫ్లెక్సీలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. హుండీలు, విలువైన వస్తువులు ఉంచిన చోట సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, డిజెలకు అనుమతి లేదని అన్నారు. విద్యుత్ కనెక్షన్లను అధికారికంగా మాత్రమే తీసుకొని ప్రమాదాలను నివారించాలన్నారు. శాంతి భద్రతలకు ఏమాత్రం విఘాతం కలిగిన ఆయా ఉత్సవ కమిటీలే ఇందుకు పూర్తి భాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఏదైనా సమాచారం కొరకు 100కు డయల్ చేయాలని కోరారు.

## హైస్కూల్‌లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం

*కేసముద్రం, ఆగస్టు 30, ప్రభాతవార్త*

కేసముద్రం జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం టియుడబ్ల్యుజెహెచ్ 143 మండలశాఖ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. శ్రమదానం ద్వారా చేపట్టిన కార్యక్రమంలో సిఐ సర్వయ్య, ఎస్ఐ మురళీధర్‌రాజు పాల్గొని తమ వంతుగా పనుల్లో పాలు పంచుకున్నారు. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. జర్నలిస్టులు ఉదార స్వభావంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు ఎసళ్ల సత్యనారాయణ, గాజుల రవి, వేల్పుల రేవంత్, రవిచంద్ర, యాకన్న, రాజు, మహేందర్, వంశ్ర, హెచ్‌ఎం రాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

*కేసముద్రం, ఆగస్టు 30, ప్రభాతవార్త*



వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసన చట్టం చేయాలని, ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా 9 రకాల సరుకులను అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కుర్ర మహేష్ డిమాండ్ చేసారు. మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా 200 పని దినాలు కల్పించాలని, కూలీలకు రోజుకు రూ.600లు చెల్లించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలల అమలులో భాగంగా కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు వెంటనే చెల్లించాలన్నారు. కూలీలకు కనీస వేతనాలు రాక పూట గడవని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కొరకు వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ సందర్భంగా పది మంది గుత్తా మేస్త్రీలకు పూల మాలలు వేసి సన్మానించారు. గ్రామ గుత్తా మేస్త్రీల కమిటీని నియమించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ నాయకులు మాద శ్రీనివాస్‌గౌడ్, జ్యోతి, మేకల మురళి, వెంకన్న, కవిత, కాంతమ్మ, సంపత్, ప్రవీణ్, శారద, రమ పాల్గొన్నారు.

## పెవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలి

### -ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ప్రశాంత్

*పరకాల, ఆగస్టు 30, ప్రభాతవార్త*



ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు తగ్గించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ కోరార ు.శుక్రవారం జిల్లా విద్య శాఖ అధికారి కార్యాలయంలో సూపర్డెంట్ శారదకు వినతిపత్రం అందజే శారు.అన ంతరం ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని నిబంధనలకు విరుద్ధంగా పరకాల పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారన్నారు.పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవని,స్కూల్లోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ స్టేషనరీ అమ్ముతున్నారని,విద్యార్థులకు ఆడుకోవడానికి ఆట స్థలాలు లేవని కనీసం మూత్రశాలలు, మరుగుదొడ్ల సౌకర్యం సరిపడలేవన్నారు.ఫీజులను ఇష్టానుసారంగా పెంచి వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని,గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసిన స్పందన లేదని అవేదన వ్యక్తం చేశారు.ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు సిండికేట్‌గా వ్యవహారిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ప్రభుత్వం అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## వర్షాలు కురియాలని గ్రామంలో పూజలు

*గూడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త*



వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకుంటూ మండలంలోని మట్టెవాడ గ్రామంలో ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు గ్రామంలో శుక్రవారం గ్రామ పొలిమేర దారిలో మామిడి తోరణాలు కట్టి పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సీజన్‌లో వర్షాలు సమృద్ధిగా కురియాలని, గ్రామంలో వృద్ధులు, పిల్లలు, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని వేడుకున్నారు. గ్రామ దేవతలకు పాలాభిషేకాలు నిర్వహించారు. పవిత్ర శ్రావణ మాసంలో చివరి శుక్రవారం సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కొత్త పింఛన్‌ల కోసం ఎదురుచూపులు..!

### -దరఖాస్తు చేసుకొని ఏండ్లుగగా ఎదురుచూపులు

### -కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వితంతువులు,వికలాంగులు,వృద్దులు

*పరకాల-ప్రభాతవార్త:*

నూతన పింఛన్ మంజూరు కోసం దివ్యాంగులు,వితంతువులు,వృద్దులు అర్హులైన పింఛన్ దారులు పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారు.మున్సిపల్,మండల పరిషత్ కార్యాలయం చుట్లూ నాయకుల చుట్టూ తిరుగుతున్న ఫలితం లేదని వాపోతున్నారు.దివ్యాంగుల విషయంలో సదరం క్యాంప్ నుంచి సర్టిఫికేట్ తెచ్చుకున్న ప్రభుత్వ నుంచి వెబ్‌సైట్ ఓపెన్ కావడం లేదని పేర్కొంటున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నూతన పింఛన్ మంజూరు చేయాలని అర్హులైన వారు విజ్ఞప్తి చేస్తున్నారు.పరకాల పట్టణంతో పాటు మండలంలో 10 గ్రామపంచాయతీలు ఉన్నాయి.ఆయా గ్రామాలలో దాదాపు 12వేల మంది పాత పింఛన్లు పొందుతున్నారు.మరోపక్క గ్రామాలలో వివిధ కారణాలతో భర్తలు చనిపోవడంతో భార్యలు వితంతువుతున్నారు.ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ పోషణ భారం భార్యలపై పడుతోంది.దింతో పిల్లల చదువుల భారంతో పాటు కుటుంబ పోషణ వితంతువులకు కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది చిన్న వయసులోనే భర్త కోల్పోయి ఒంటరి జీవితాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితలు లేకపోలేదు.సంవత్సరాల తరబడి వితంతువులు పింఛను రాక కోసం ఎదురు చూస్తున్నారు.వితంతువులు, దివ్యాంగులు, వృద్దులు పలుమార్లు దరఖాస్తు చేసుకున్న ఫలితం లేకపోయిందని వాపోతున్నారు.ఒంటరి మహిళలు నూతన పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారు.మండలంలోని గ్రామ ఆయా పంచాయతీలలో వితంతువులు,దివ్యాంగులు వివిధ రకాల అర్హులైన పింఛన్ దారులు వందలాది మంది దర్శనమిస్తున్నారు.ఉదాహరణకు మండలంలోని గ్రామాలోల్ల ఒంటరి మహిళలు,వయసు పైబడినవారు,వీడో దివ్యాంగులు అర్హులైన వారికి ఇప్పటివరకు పంఛన్లు మంజూరు కావడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.పింఛన్ల రాక కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారని పేర్కొంటున్నారు.

# సింగరేణిలో బదిలీ వర్కర్లకు తీపి కబురు



**భూపాలపల్లి, ఆగస్టు30, ప్రభాతవార్త**
సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్‌లను జనరల్ మజ్దూర్‌లుగా క్రమబద్దీకరిస్తున్నట్లు సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థలో చేరినప్పటి నుండి క్యాలండర్ ఏడాదిలో భూగర్భ గనులలో 190, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యూలరైజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా డైరెక్టర్ (పర్సనల్)కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 1 నుండి వీరిని జనరల్ మజ్దూర్‌గా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీతమైన మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్‌లుగా గుర్తించటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థలో చేరిన వారికి తొలుత బదిలీ వర్కర్‌లుగా సంస్థ నియమిస్తుందని, ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేసి జనరల్ మజ్దూర్‌లుగా శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తోందని అన్నారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన వీరంతా కంపనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందటానికి అర్హత లభిస్తుందని, అలాగే క్వార్టర్స్ కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు.

**కంపనీ వ్యాప్తంగా.....**
కంపనీ వ్యాప్తంగా కార్పోరేట్ ఏరియాలో 25, కొత్తగూడెంలో 17, ఇల్లందులో 09, మణుగూరులో 21, భూపాలపల్లిలో 476, రామగుండం 1లో 563, రామగుండం 2లో 50, రామగుండం 3, అడ్రియాలలో 240, శ్రీరాంపూర్‌లో 655, మందమర్రిలో 299, బెల్లంపల్లిలో 09 మంది జనరల్ మజ్దూర్‌లుగా పదోన్నతి పొందనున్నారు.

**2364 మందిని జనరల్ మజ్దూర్‌గా క్రమబద్దీకరణకు ఆమోదం**
**వీరిలో 243 మంది మహిళా ఉద్యోగులు**
**త్వరలోనే ఉత్తర్వులు జారీ**
**సీఎండీ ఎన్ బలరామ్ వెల్లడి**

**క్రమశిక్షణతో పనిచేయాలి....సీఎండీ ఎన్ బలరామ్**
సింగరేణిలో ఒకసారి 2364 మందిని జనరల్ మజ్దూర్‌లుగా ఉద్యోగ పదోన్నతి కల్పిస్తున్నట్లు ఈ నేపద్యంలో సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్ బలరామ్ సూచించారు. ఉద్యోగాల కోసం ఎందరో విద్యావంతులు నిరీక్షిస్తున్నారని, కానీ సింగరేణిలో సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరల్ మజ్దూర్‌లుగా క్రమబద్దీకరించినందున బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, డ్యూటీలకు గైర్హాజర్ కావోద్దని, సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని పేర్కోన్నారు. ఈ ఏడాది కంపనీ ఆద్వర్యంలో 1000కి పైగా ఇంటర్నల్ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నట్లు అర్హులైన వారు ఉన్నత స్థాయికి చేరుకోవటానికి అన్ని అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.

## ప్రజలు-అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

**విషజ్వరాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి**
**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**



**జనగామ టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త :**
వర్షాకాలం నేపథ్యంలో విషజ్వరాలు ప్రబలకుండా ప్రజలు, అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సూచించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 7, 10వ వార్డులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వార్డుల్లోని పలు వీధులలో పర్యటించి కాలనీల్లో వర్షపునీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మురుగు కాల్వలు, రోడ్లపై చెత్తను, పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా పరిసరాల్లో పేరుకపోయిన చెత్తకుప్పలను ట్రాక్టర్లతో వెంటనే తొలగించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కాలనీల్లోని ఇంటిసభ్యులతో కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా దోమలు విజృంభించకుండా ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విషజ్వరాలు డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. జ్వరం, దగ్గు, జలుబు ఉంటే వెంటనే ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలని అందుకు సంబంధించిన రక్తనమూనా పరీక్షలు చేయించుకొని తగిన చికిత్స తీసుకోవాలని తెలిపారు. అలాగే డెంగ్యూతో బాధపడుతున్న రోగులను పరామర్శించి మందులను సమయానికి తగినట్లుగా వేసుకోవాలని, చేతుల పరిశుభ్రత పాటించాలని, తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవాలని వారికి సూచించారు. అదేవిధంగా తగిన ఔషధాలు ఇవ్వాలని సంబంధిత మెడికల్ సిబ్బందికి సూచించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వార్డు అధికారి సదానందం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోపయ్య, ఇతర సంబంధిత అధికారులు, మెడికల్ సిబ్బంది, పరిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలి..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ.. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌళిక వసతులు కల్పించాలి**

**మహదేవపూర్(కాటారం), ఆగష్టు 30, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ విస్తృతంగా పర్యటించారు. మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలల సముదాయాన్ని పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించి అటవీ, రెవెన్యూ భూముల వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. పెండింగ్ ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పూర్తి చేయాలని, పూర్తి అయిన పనులకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. మండలకేంద్రంలో నూతన తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణంలో తీవ్రజాప్యం జరుగుతోందని, తక్షణమే కాంట్రాక్టర్‌ను తొలగించి మరొక కాంట్రాక్టర్‌కు నిర్మాణ బాధ్యతలు అప్పగించి త్వరగా అందుబాటులోకి తేవాలని పీఆర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిరూపయోగంగా ఉన్న మాడా భవన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సేవల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డెంగీ, మలేరియా, టైఫాయిడ్‌లాంటి విషజ్వరాల భారిన పడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల నివేదికను కలెక్టర్‌కు అందజేయాలని వైద్యులను ఆదేశించారు. డయాలసిస్ విభాగం, క్యాజువాలిటీ, జనరల్ వార్డులను పరిశీలించి రోగులను వైద్యసేవల గురించి ఆరా తీశారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రతి కుటుంబం తప్పక డ్రైడే పాటించి దోమలు వ్యాప్తి జరుగకుండా పరిశుభ్రం చేయాలని సూచించారు. ఆసుపత్రి వెనుక వైపు ప్రహరీ గోడ లేకపోవడంతో జంతువులు ఆసుపత్రిలో సంచరిస్తున్నాయని తెలుపగా, ప్రహరీ గోడ నిర్మాణాన్ని వెంటనే ప్రతిపాదనలు అందజేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సముదాయాన్ని పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలలో బాలురు, బాలికల కోసం నూతన మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న గదులలు, తలుపలు, కిటికీలు మరమ్మతులు చేయడానికి వెంటనే నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బాలికల పాఠశాలలో ముఖ కదలికల ద్వారా మాట్లాడగలిగే విద్యార్థుల నైపుణ్యతను పరీక్షించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ దితీప్, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, తహశీల్దార్, ఇతర శాఖల అధికారులు, మాజీ ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, తదితరులు పాల్గొన్నారు.



## నీటిపారుదల శాఖ మంత్రితో కలిసి దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు సందర్శించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త**
దేవాదాయ ఎత్తిపోతల ప్రాజెక్టు భారీ నీటిపారుదల శాఖ మరియు ఆయకట్టు అభివృద్ధి మంత్రివర్యులు నల్లమద ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశానికి హాజరై,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి ధనసరి సీతక్కతో కలిసి దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టును నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సందర్శించారు.అనంతరం నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమక్షంలో ఏటూరు నాగారం ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టుకు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న కాలువలను వెంటనే పూర్తి చేయాలని,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుతో పాటు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.




**విలేకరులు కావలెను**

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి : పలిమెల,మహదేవ్‌పూర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్,వెంకటాపూర్
మహబూబాబాద్ : దోర్నకల్, మహబూబాబాద్ టౌన్,
మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364